18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 6 సెప్టెంబర్ 2024 | పేజీలు 12

# టీడీపీ నుంచి ఎమ్మెల్యే ఆదిమూలం సస్పెండ్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**



సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంకు సంబంధించి వీడియో వైరల్ కావడంతో తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజల్లో చెడు అభిప్రాయం కలగకూడదని ఆదిమూలంను సస్పెండ్ చేశామని ఆయన తెలిపారు.

వీడియోను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపుతామని, నివేదిక తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. క్రమశిక్షణ కలిగిన పార్టీ అంటేనే టీడీపీ అని, ఎవరు తప్పు చేసినా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన తెలిపారు.

### వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలకు

# ఏర్పాట్లు పూర్తి చేయండి

- రాత్రివేళల్లో అత్యవసర సేవలు అందించడానికి డాక్టర్లు అందుబాటులో ఉండాలి
- ప్రైవేట్ వాహనదారుల దగ్గర అధిక రుసుం వసూలు చేయకూడదు : జిల్లా కలెక్టర్
- బ్రహ్మోత్సవాలకు పకడ్బందీగా పోలీస్ బందోబస్తు
- బ్రహ్మోత్సవాలలో విధులు నిర్వర్తించే సిబ్బంది అందరూ భక్తులకు ఓపికతో వారికి అవసరమైన సమాచారంను అందించండి : జిల్లా ఎస్పీ



**కాణిపాకం, మేజర్‌న్యూస్:**

కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ జల్లా ఎస్పి మణికంఠ చందోలు, ఆలయ ఈఓ గురు ప్రసాద్‌తో కలసి ఈనెల 7 నుండి 27 వరకు నిర్వహించనున్న కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై కాణిపాకం దేవస్థాన కమిటీ సభ్యులు, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ, తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 7న ప్రారంభమై 21 రోజులు నిర్వహించడం జరుగుతుందని, అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను 6వ తేది సాయంత్రం లోపు పూర్తి చేయాలని సంబంధిత శాఖల

మిగతా 2లో

- చేతులు మారిన అసైన్డ్ భూములు... పేదలకు మొండి చెయ్యి
- రెవెన్యూ అధికారులకు కాసులు కురిపించిన ఫ్రీ హెూల్డ్ పథకం
- రాబందుల్లా దోచుకున్నా నేతలు



# రెవెన్యూలో మాయగాళ్లు

వివరాలు 2లో



- ఆన్‌లైన్లో రికార్డులు మార్చి పేర్ల నమోదు చేసి అసైన్మెంట్
- భూముల్లో రెవెన్యూ అధికారులకు కాసుల పంటలు
- రెవెన్యూ శాఖలో ఓ అధికారి అవినీతి లీలలు
- భూములు ఒక్కరివి.. కాగితాలు మరొక్కరికి
- అసైన్మెంట్ భూములన్నీ నేతలకు అప్పగించిన రెవెన్యూ అధికారులు

# ఉద్యోగుల బదిలీల్లో టీడీపీ నేతల చేతివాటం

- కోరుకున్న చోటుకు బదిలీ అంటే కాసులు ఇచ్చుకోవాల్సిందే
- బదిలీల ప్రక్రియలో అంత డొల్లే
- టీడీపీ నేతలకు ఆదాయ వనరులుగా ఉద్యోగులు
- సంపాదన పండుగలో తరిస్తున్న నేతలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగుల బదిలీలు టీడీపీ నేతలకు ఆదాయ వనరులుగా మారాయి. గత ఐదేళ్లుగా అరులు చాచిన టిడిపి నేతలు పాలిట ఉద్యోగుల బదిలీలు వరంగా మారింది. ఉద్యోగుల బదిలీలు పారదర్శకత అని ప్రభుత్వం ప్రకటించిన ఆచరణలో మాత్రం అంత

మిగతా 2లో

## తిరుపతిలో జనసేన నాయకుడి వీరంగం 2లో

# విద్యార్థుల ఆశయాల సాధనకు విద్యే ప్రధాన ఆయుధం

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూర్ అర్బన్, మేజర్‌న్యూస్:**

విద్యార్థులు తమ ఆసియాలను సాధించడానికి విద్య ప్రధాన ఆయుధమని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. గురువారం డా.సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు ఎంఎల్ఏ కె.మురళీమోహన్ లు చిత్తూరులో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక విజయం విద్యాసంస్థలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదగడానికి, భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి, తమ తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చడానికి ముఖ్యమైన ఆయుధం చదువు అన్నారు. సామాజిక మాధ్యమాలు, చరవాణులతో విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండాకు, రోజూ తెలుగు, ఇంగ్లీష్ దినపత్రికలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యతతో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలలో విజయం విద్యా సంస్థల విద్యార్థులు వందల మంది పాల్గొని రక్తదానం చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. సమాజంలో ఆపదలో ఉన్నవారికి రక్తం ఇచ్చి ఆదుకోవాలన్న సేవాభావాన్ని విద్యార్థులకు నేర్పి రక్తదానాల్లో పాల్గొనేలా ప్రేరణ కలిగించిన విజయం విద్యాసంస్థల యాజమాన్యాన్ని

మిగతా 2లో



## మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదామని ఎస్.కె పోటర్ టాయ్స్ వారన్నారు. మట్టి గణపతితో వినాయక చవితి విశిష్టతను పెంచేలా మనమందరం సమిష్టిగా కృషి చేయాలని, సహజ రంగులతో తయారుచేసిన మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని, కృత్రిమంగా లభించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌లో గంధకం మెగ్నీషియం వంటి హానికరమైన రసాయనాలతో తయారు చేసిన గణపతిని నిమజ్జనం చేయడం వలన జన వనరులు కాలుష్యానికి గురికావడం జరుగుతుందన్నారు జల వనరులు నాణ్యత తగ్గడంతో పాటు వృక్ష జంతు జీవనంపై ప్రభావం కలుగుతుందన్నారు. ఈ నీటిని మనం వినియోగించడం ద్వారా ఊపిరితిత్తులతో పాటు చర్మ రక్త కంటి సంబంధిత వ్యాధులు ఇతర సమస్యలు వస్తాయన్నారు. విగ్రహాల తయారీకి సహజసిద్ధమైన రంగులు పకృతితో తయారు అయ్యే పత్తి నార వంటి పదార్థాలు వినియోగించుకోవాలని వారు సూచించారు.

## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు సన్మానం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మెరుగైన సమసమాజం సాధించాలంటే గురువులకు తగిన గౌరవం, గుర్తింపు కల్పించేలా తల్లిదండ్రులు నడుచుకోవాలని హెచ్ఎం కేశవులు పేర్కొన్నారు. గురువారం పాఠశాల ఆవరణలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పదవీ విరమణ పొందిన సీనియర్



ఉపాధ్యాయులు సోమసుందర పిళ్ళై, సుధాకర్, సుబ్రమణ్యంలను పాఠశాల హెచ్.ఎం, ఉపాధ్యాయులు, యాజమాన్య కమిటీ చైర్మన్ త్యాగరాజు, వైస్ చైర్మన్ సంధ్యా రాణి, సభ్యులు ఘనంగా సన్మానించారు. సర్వేపల్లి చిత్రాన్ని రంగులతో చిత్రించి గురువులకు వందనం అంటూ చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు హరిత, సరస్వతి, మాలతి, సుమతీ, ఆశ, సుబ్రమణ్యం రెడ్డి, వెంకటరమణయ్య, డిల్లి బాబు, చిన్నయ్య చెట్టి, తిరుమల రాజు, రంజిత్ కుమార్, రాములును గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

## పట్టణంలో పౌష్టికాహార మాసోత్సవాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ముత్యాలమ్మ గుడి వీధి మునిసిపల్ ప్రాథమిక



పాఠశాల అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారమాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.హరిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గర్భవతులు, బాలింతలు హాజరయ్యారు. ఉద్దేశించి హరిత మాట్లాడుతూ మన దైనందిన జీవితంలో మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్స్ క్యాలరీలు కొవ్వు పదార్థం విటమిన్స్ ఖనిజాలు సమతుల్యంగా ఉండేలా గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు ఇచ్చే పౌష్టికఆహారం తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు జమీల, సురేఖ, సుజాత రేష్మ, సుభాషిని, దిల్ షాద్, ఏఎన్ఎంలు అంకమ్మ, ఝాన్సీ, సుమతి, శకుంతల ఆశ వర్కర్లు విమల, మాలిని వేండా, కృష్ణమ్మ అంగన్వాడి హెల్పర్లు రాధ, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణంలో ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈరోజు 8వ వారం బస్టాండ్ సెంటర్లో జనసేన నాయకులు, వీరమహిళలు 300 మందికి అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పేట



చంద్రశేఖర్, పేట చిరంజీవి, దినేష్, శారద, గాయత్రిలు పాల్గొని అన్నదానం నిర్వహించారు.

## విద్యార్థుల అభివృద్ధిలో గురువులదే కీలకపాత్ర

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** విద్యార్థుల అభివృద్ధిలో కీలక పాత్ర వహించేది గురువులేనని బృందావన్ పాఠశాల కరెస్పాండెంట్ శైలజా కుమారి తెలిపారు. గురువారం నగరంలోని స్థానిక సంతపేట నందుగల బృందావన్ పాఠశాల నందు గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. అనంతరం పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శైలజ కుమారి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మట్టి విగ్రహాలని వినియోగించాలని పాఠశాల ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



డైరెక్టర్ ప్రియ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 80శాతం రాయితీతో విత్తన ఉలవలు పంపిణీ

**గుడుపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని గుడుపల్లి రైతుసేవా కేంద్రంలో ప్రజాప్రతినిధులు చేత 80 శాతం రాయతీతో ఉలవల పంపిణి ప్రారంభం చేయడం జరిగింది. 18 రైతు సేవా కేంద్రాల పరిధిలో ఈ ఖరీఫ్ సీజన్‌లో పంటలు వేయని రైతుల కోసం ప్రత్యామ్నాయ పంటగా ఉలవ విత్తనాలను 80శాతం రాయితీతో పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 18 రైతు సేవా కేంద్రాలలో పరిధిలో 390 క్వింటాళ్ల ఉలవ విత్తనాలు రైతులకు 80శాతం రాయితీతో పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల దష్ట్యా పంటలు వేయని రైతుల కోసం ప్రత్యామ్నాయ పంటగా ఉలవ విత్తనాలు పంపిణీ చేయనున్నారని, విత్తనాలు తీసుకున్న ప్రతి రైతు విత్తనాలు కచ్చితంగా సాగు చేయాలని, ఈ పంట నమోదు కచ్చితంగా చేసుకోవాలని, దీనివల్ల భూమి ఆరోగ్యంగా ఉంటుందని, దిగుబడిని బట్టి ఆదాయం కూడా ఉంటుందని, పశువులకు మేతగా ఉపయోగపడుతుందని ఈ అవకాశాన్ని అవసరమైన రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 10 కిలోల



ఉలవ విత్తనాల బ్యాగు 80శాతం రాయితీ పోను 20 శాతము రైతు వాటాగా రూ.174లు చెల్లించి రైతులు తమ ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, మొబైల్ నంబర్ చూపించి, రైతు సేవా కేంద్రాలలో బయోమెట్రిక్ ద్వారా ఆన్లైన్లో పేరు నమోదు చేసుకొని విత్తనాలు పొందవచ్చునని తెలిపారు. సెప్టెంబర్ మాసంలో ఉలవ విత్తనాలు విత్తవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ,రైతులు పాల్గొన్నారు.

## నేత్రదానం చేయండి.. మరో ఇద్దరికి కంటి చూపునిద్దాం

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** మండలంలో జాతీయ నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా సామాజిక ఆరోగ్య కేంద్రంలో కార్వేటి నగరం మేజర్ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అన్ని రకాల వైద్య పరీక్షలను డాక్టర్లు, శృతి భాగ్యం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపిపి లతబాలాజీ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో ప్రథమంగా పనిచేస్తున్న మీరు మీ ఆరోగ్య భద్రత కూడా చూసుకోవాలని చేతి బ్లౌజ్, మాస్క్ తప్పనిసరిగా వాడాలన్నారు. డాక్టర్ శృతి భాగ్యం మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులుగా విధి నిర్వహణలో మీ కళ్ళను అతి జాగ్రత్తగా తీసుకోవాలని అలాగే నేత్రదానానికి అందరూ అర్హులే మనిషి తదనంతరం మరో ఇద్దరికి కంటి చూపు ఇవ్వగలమని, తిరుపతి రుయా హాస్పిటల్ నందు ఐ బ్యాంక్‌ను సంప్రదించాలని తెలిపారు. కంటికి కన్ను మీ సంకల్పం కావాలి, నేత్రదానం మన ఆదర్శం అవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీపతి వైద్యులు వైద్యాధికారులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## తిరుపతి క్రీడారంగంగా మారాలి : ఎమ్మెల్యే



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మికంగా విద్యారంగంగా వీరాజల్లుతున్న తిరుపతి క్రీడానగరంగా మారాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. రామి గెస్ట్ లైన్ రోడ్డు లోని సామ్స్ క్రికెట్ క్లబ్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి క్రికెట్ కోర్టును ఆరంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని క్రీడాకారులకు క్రికెట్ క్లబ్ అందుబాటులోకి తీసుకొచ్చిన నిర్వాహకులను అభినందించారు. అనంతరం క్రికెట్ కోర్టులో ఉత్సాహంగా బ్యాటింగ్ చేశారు. క్రికెట్ నేర్చుకునే వారికి శ్యామ్స్ క్రికెట్ క్లబ్ లక్ష్యంగా నిలుస్తుందని నగరంలో వాకింగ్ పార్కులు, యోగా కేంద్రాలతో ప్రజలు వ్యాయామంపై మరింత శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి, జనసేన నగర అధ్యక్షులు ఉపాధ్యక్షులు రాజారెడ్డి, బాబ్జి, నాయకులు రామకృష్ణ, నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఆక్స్‌ఫర్డ్ డిగ్రీ కళాశాలలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** టీచర్స్ డే సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం ఆక్స్ఫర్డ్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్‌ని స్మరిస్తూ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. కళాశాల కరస్పాండెంట్ చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనది ఎంత నేర్చుకున్నప్పటికీ ఇంకా కొంత కొరతగానే ఉండే విధంగా కాకుండా ప్రతి ఒక్క అధ్యాపకుల నుండి కొత్త విషయాలను తెలుసుకోవడానికి ఎక్కువ ఉత్సాహం చూపించాలని కోరుకుంటున్నానన్నారు. అదేవిధంగా నేను విద్యార్థి దశలో ఉన్నప్పుడు మా గురువులు నేర్పించిన క్రమశిక్షణ విజ్ఞానం విధేయతనా ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడ్డాయని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు ప్రతి ఒక్క విద్యార్థి సర్వేపల్లి గారంట కాకపోయినా మీ కుటుంబానికి దేశ భవిష్యత్తుకు ఒక అద్దంలా నిలవాలని ఆకాంక్షిస్తున్న అన్నారు డిగ్రీ మొదటి సంవత్సరంలో యూనివర్సిటీ ఫస్ట్, సెకండ్ ఉత్తీర్ణులైన విద్యార్థులు అందర్నీ ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు కోగిలి మునిచందు మాట్లాడుతూ మనకు భవిష్యత్తు నేర్పించి భావితరాలకు ఆదర్శంగా నిలబడేలా తీరిదిద్దే గొప్ప దైవాంశ సంభూతులు గురువులన్నారు. ఎన్ని తప్పులు చేసిన బిడ్డలు క్షమిస్తూ మితిమీరితే తండ్రిలా, తల్లిలా దండిస్తూ మనకు ర్యాంకులు వస్తే మురిసిపోతూ హక్కున చేర్చుకునే కల్మషం లేని వీరిగురించి ఎంత మాట్లాడిన తక్కువే. ప్రపంచం ఎంత అభివృద్ధి చెంది ముందుకుపోయినా గురువు స్థానం మాత్రం మారదు. మా గురువులు ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు వెళ్తానని నాకు ఈ అవకాశం ఇచ్చిన ప్రతి గురువుకి పాదాభివందనం చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జై కృష్ణ, చంద్ర, భాస్కర్, మనోహర్, సస్వీరా, రజిత, కవిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్సీతో పోస్టులు భర్తీ చేస్తాం : ఎమ్మెల్యే పులివర్తి నాని

## ఆర్ఎస్‌యు జాతీయ మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గతం ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో విద్యా వ్యవస్థను పూర్తిగా సర్వనాశనం చేశారని, ఎన్డీఏ పోటమే ప్రభుత్వంలో నిరుద్యోగులకు అండగా నిలుస్తూ డీఎస్సీను విడుదల చేసి ఉద్యోగులు భర్తీ చేస్తామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే నివాసంలో ఆర్ ఎస్ యు జాతీయ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలోని అన్ని సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందని తెలిపారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న పథకాలను మరింత బాధ్యతతో చేరువ చేయాలన్నారు. ఆర్ ఎస్ యు జాతీయ మహాసభలు జయప్రదం కావాలని ఆకాంక్షించారు. ఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్వీ యూనివర్సిటీ వేదికగా ఈనెల 13, 14, 15 రోజులపాటు జరిగే రేవల్యూషనరి విద్యార్థి సంఘం మొదట జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల నుంచి సుమారు 200 మంది ఆర్ ఎస్ యు నాయకులు పాల్గొంటారని తెలిపారు. విద్యా, వైద్యం, ఉపాధి విధానాల అమలు కోసం పోరాడుతామన్నారు. రాష్ట్రాల వారిగా విద్యారంగ సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, దిలీఫ్ పాల్గొన్నారు.

# వరద ప్రాంతాల్లో తిరుపతి నగరపాలక సంస్థ సహాయ చర్యలు

### - పర్యవేక్షిస్తున్న కమిషనర్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు మెరుగుపరిచే వరకు సహాయ చర్యలు చేపట్టాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడలోని వరద ప్రాంతాల్లో తిరుపతి నగరపాలక సంస్థ బృందం సహయ చర్యల చేపట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్యతో పాటు 75మంది పారిశుద్ధ కార్మికులు, సూపర్ వైజర్లు, ఇంజనీర్లు, ఎలక్ట్రికల్ డిఈ తో పాటు పలువురు బుధవారం విజయవాడకు వెళ్లారు. గురువారం ఉదయం కమిషనర్ పారిశుధ్య పనులను పరిశీలించి, యుద్ధ ప్రాతిపదికంగా సహాయ చర్యలు చేసేందుకు కృషి చేయాలన్నారు. విజయవాడ నగరంలో పేరుకుపోయిన బురదను సకాలంలో తొలగించి వాటి మట్టిని వేరుచేసి తొలగించాలన్నారు. అంటు రోగాలు రాకుండా ఉండేందుకు నిత్యం ఫాగింగ్ చేయాలని సూచించారు. కాలువలో పేరు పోయిన మురుగునీరును తొలగించేందుకు జెసిబిలను, యంత్రాలను ఉపయోగించి పనులు చేయాలని ఆదేశించారు. పూడిపోయిన మురుగు కాలువలను చెత్తాచెదారం తక్షణమే తొలగించే విధంగా చూడాలన్నారు. సహాయ చర్యల కార్యక్రమంలో మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, డిఈలు సంజయ్ కుమార్, మహేష్, రాజు, రవీంద్రా రెడ్డి, నరేంద్ర, శానిటరీ సూపర్‌వైజర్ చెంచయ్య, మేస్త్రి లు తదితరులు ఉన్నారు.

# పార్వతి పుత్రుడు పర్యావరణ మిత్రుడు

### - అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** పార్వతి పుత్రుడు పర్యావరణ మిత్రుడని అందరూ మట్టితో గణపతి ప్రతిమలనే పూజించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి అన్నారు. చిట్టి చేతులతో మట్టి గణపతి తయారీ పోటీ కార్యక్రమాన్ని తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవం కమిటీ ఆధ్వర్యంలో గురువారం కచ్చపి ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ పోటీలకు నగరంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల చెందిన 900 మంది విద్యార్థులు పాల్గొని మట్టితో వినాయక స్వామి యొక్క విగ్రహాలను అత్యంత అద్భుతమైనటువంటి రూపాలలో తయారుచేసి అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందినటువంటి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిదులుగా పాల్గొన్న నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ రెడ్డి, తుడా కార్యదర్శి వెంకటనారాయణలు మాట్లాడతూ వినాయక చవితిని నగర ప్రజలందరూ ఘనంగా జరుపుకోవాలని అన్నారు. పర్యావరణం పైన అవగాహన కల్పించడమే కాకుండా, హిందూ పండుగలో ఉన్నటువంటి వైశిష్యాన్ని పిల్లలకు అర్థమయ్యే విధంగా ఈ పోటీలు నిర్వహించామని అన్నారు. విద్యార్థులకు, వినాయకునికి విడదీరాని అనుబంధం ఉందని అన్నారు. పర్యావరణానికి ఎంతో మేలు చేసేటటువంటి మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వినాయక నిమజ్జనం కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బోయకొండ బాధితులకు న్యాయం చేయాలి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వం బోయకొండ అభివృద్ధి పేరుతో స్థానికులు ఇండ్లను వ్యాపారస్తుల అంగళ్ళను దౌర్జన్యంతో తొలగించి ఎలాంటి నష్టపరహారం ఇవ్వలేదు. వారికి నష్టపరహారం ఇవ్వాలని గురువారం సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈఓ, తహసీల్దార్ లకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఓబుల్ రాజు,కెవిపి ఎస్ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య ,సిఐటియు మండల అధ్యక్షుడు డా.చంద్రలు మాట్లాడుతూ గత ప్రభుత్వం కాలంలో పేదలపై దౌర్జన్యం చేసి ఇండ్లను షాపులను కూల్చివేయడం దుర్మార్గమన్నారు. వారికి నష్టపరహారం కట్టిస్తామని హామీ ఇచ్చి ఐదు సంవత్సరాల అవుతున్నప్పటికీ ఒక రూపాయి కూడా నష్టపరహారం ఇవ్వలేదు. గతంలో ఉన్న అధికారులు నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడం వలన నష్టం జరిగిందన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోయిన వారికి భూములు ఇవ్వాలని, ఇల్లు ద్వంసం చేసిన వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టించాలని, షాపులు కోల్పోయిన వారికి షాపులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈవో మాజీ ఈఓలతో చర్చలు జరిపిన తర్వాత వారు మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు ఎలాంటి సమాచారం మాకు ఇవ్వలేదని వారు భూములు కోల్పోయిన వివరాలు మాకు ఇస్తే నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి తెలియజేస్తామని దాని ద్వారా డబ్బులు వస్తాయని చెప్పారు. తర్వాత తాసిల్దార్ని కలిసి భూముల వివరాలన్నిటిని దేవస్థానం అధికారులకు సమాచారం ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బోయకొండ బాధితుల సమస్యలు పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యతో పాటు సత్ప్రవర్తన నేర్పాలి : జడ్పీ చైర్మన్

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యతోపాటు సత్ప్రవర్తన నేర్పాలని జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం చిత్తూరు జడ్పీ సమావేశ మందిరంలో గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పి ఛైర్మన్,జే సి జి.విద్యాధరి, జిడి నెల్లూరు ఎమ్మెల్యే వి.ఎం.థామస్, నగర మేయర్ అముద తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పి ఛైర్మన్ మాట్లాడుతూ డా. సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. గురువులు లేని సమాజం అర్థం లేనిది అన్నారు. ఒక వ్యక్తి ఐఏఎస్, ఐపిఎస్, రాజకీయ నాయకులుగా ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి తోడ్పడే మహనీయులు ఉపాధ్యాయులు అన్నారు. ఉపాధ్యాయులు వారి వృత్తి ద్వారా జ్ఞానాన్ని పంచి దేశంతో పాటు రాష్ట్ర, గ్రామీణ ప్రాంతాలు ఆర్థికంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి దిశా నిర్దేశం చేస్తున్నారన్నారు. దేశాభివృద్ధిలో ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావాలని కోరారు. చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి మాట్లాడుతూ ప్రతి మనిషి తన తల్లి, తండ్రి తరువాత అంతటి ప్రత్యేక స్థానం గురువుకు ఇస్తారన్నారు. అంతటి ఉన్నతమైన వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులను గౌరవించుకునే అవకాశం రావడం చాలా అదృష్టమన్నారు. ఒక ఉపాధ్యాయునిగా ఇప్పటి వరకు చాలా మంది జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్ది ఉంటారని, తమ సేవలను కొనసాగించి మరింత మంది జీవితాలలో వెలుగులు నింపాలని కోరారు. అనంతరం గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ గురువులు తమ విద్యార్థులను చెడు అలవాట్లకు దూరం చేసి విద్యతో పాటు సత్ప్రవర్తనను నేర్పాలని, వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంచేలా ప్రేరణ కలిగించాలన్నారు. నేటి విద్యార్థులు భవిష్యత్తులో వివిధ రంగాలలో ఎదిగి రాష్ట్ర, దేశాభివృద్ధికి తోడ్పడేలా మంచి నడవడికలు అలవాటు చేయాలన్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణ ఎక్కడో మారుమూల గ్రామంలో జన్మించి ఒక గురువుగా ఉన్నతమైన సేవలను అందించారన్నారు. ఉపాధ్యాయునిగా అందించిన సేవలకు గుర్తుగా డా. సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా గురుపూజోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్య ను అందించి భవిష్యత్తులో మంచి ఐ ఏ ఎస్, ఐ పి ఎస్, ఇంజినీర్లు, డాక్టర్లు, రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అవార్డు గ్రహీతలను చైర్మన్ జేసీ జీడి నెల్లూరు శాసనసభ్యులు నగర మేయర్ లు సన్మానించి సత్కరించారు. ఈ సమావేశం లో జిల్లా విద్యా శాఖ అధికారి దేవరాజు, సమగ్ర శిక్ష ఏ పి సి వెంకట రమణా రెడ్డి, డిఎం అండ్ హెచ్ఓ డా.ప్రభావతి దేవి, చిత్తూరు డి వై ఈ ఓ చంద్రశేఖర్, విద్యా శాఖ అధికారులు, అవార్డు గ్రహీతలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





ఉత్తమ సేవా అందించిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, విద్యాశాఖ అధికారులు

# సమాజంలో గురువులకు ఎనలేని ప్రాధాన్యత

### - బ నేత కోలా ఆనంద్





**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా గురువులను ఘనంగా సన్మానించారు. తొట్టంబేడు మండలం అంతర్జాతీయ టీచర్స్ దినోత్సవం సందర్భంగా మండల్ లెవెల్ బెస్ట్ టీచర్స్ అవార్డు పలువురు టీచర్లకు ప్రధానం చేసి ఘనంగా సత్కరించడం. సన్మానించారు. కంచనపల్లి మండల్ లెవెల్ ఉత్తమ టీచర్‌గా ఎన్ ఎం సుహాసినిని మండలంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి నేత కోలా ఆనంద్ మాట్లాడుతూ సమాజంలో గురువులకు ఎనలేని ప్రాధాన్యత ఉన్నదని, వారి సేవలు సమాజంలో వెలకట్టలేనివని రాష్ట్ర బీజేపీ కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం చేసి, గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సంధర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గురువు స్థానం ఎంతో విశిష్టమైనది, సమున్నతమైనది, గౌరవప్రదమైనది. తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులది. ప్రజలు శీలవంతులుగా, గొప్ప సంస్కార కిరణాలుగా ఉండాలంటే ప్రప్రథమంగా మన మనస్సుల్లో ఉద్దీపింప చేసే మహోన్నతుడే గురువు. నవ సమాజ నిర్మాణానికి అవసరమైన దగ్గర కఠినంగా వ్యవహరించినైనా సరే గాడిలో పెట్టాలని తపన పడుతున్నా మేటి ఉపాధ్యాయ బృందానికి గురుపూజోత్సవం గ్రహితులైన గురువులు కె. రాజేశ్వరి, ఎ. సురేష్ బాబు, ఎం. జ్యోతి, రామ్ ఉమ సింగ్, జనసేనాని విజయ కుమార్, కె. ప్రభావతి, కె. సుధ రాణి, బి. త్రివేణి, పి. స్వప్న, ఎన్. భువనేశ్వరి, కె శారద రాణి, చి. సౌభాగ్య లక్ష్మిలకు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఘనంగా సన్మానించి, వారికి శుభాకంక్షాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర ఓబీసీమోర్చా సభ్యులు ఎస్వీ రమణ, జీవి అమర్నాథ్, వేదం కృష్ణయ్య, కండాటి మునిరాజ, మోదుగుల నాగరాజ, చొక్కాని రవిచంద్ర, పుచ్చకాయల రమేష్ యాదవ్, సజ్జల హరీష్, తానికొండ్ల భరత్, పసుపులేటి మురళి, సూర బిందు కుమార్, టి. చెంచురెడ్డీ, సింగమాల కుమార్, సాయి తదితులు పాల్గొన్నారు.

# పీఆర్వో పేరుతో వైసిపి మూకలు దోపిడీ

**- తిరుమలలో నాసిరకం ఆహారం విక్రయ దారులపై చర్యలు తీసుకోండి**

**- అదనపు ఈవో వెంకయ్య చౌదరికి టిడిపి నేతలు ఫిర్యాదు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా వీఆర్వోలుగా చలామణి అవుతూ తిరుమలలో దందాలకు పాల్పడుతున్న వైసిపి మూకలను తరిమి కొట్టాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి శేషాద్రి నాయుడు డిమాండ్ చేశారు. తిరుమలలో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలంటూ గురువారం టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరికి టిడిపి నాయకులు వినతి ఇచ్చి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమలలో దళారీ అవతారంతో వైసిపి నాయకులు దందాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అలాగే తిరుమల ప్రవేట్ హెూటల్స్ లో అధిక ధరలకు ఆహారం విక్రయించి దోపిడీ చేస్తున్నారని, వివిధ ప్రైవేట్ మఠాల ఆగడాలు అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కొంతమంది మఠాలలో మ్యారేజ్ కాంట్రాక్టుల పేరుతో దోచుకుంటున్నారని, వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి వారిని తిరుమలలో నుంచి పారదూలాలని కోరారు. తిరుపతి గోశాలలో గోవులకు నాసిరకం ఆహారాన్ని అందించి మూగజీవుల మరణానికి కారణం అవుతున్నారని, అటువంటి వారిని గుర్తించి విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. తిరుమలలో వ్యాపారాలు చేస్తూ సామాన్య భక్తుల నుంచి దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటు అతిథిగృహాలలో సామాన్య భక్తులకు వసతి కల్పించి, సౌకర్యాలను మెరుగుపరచాలని



కోరారు. అలాగే గత ఐదువేల వైసీపీ పాలనలో టిటిడి ఆధ్వర్యంలోని కల్యాణ మండపాలను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేశారని, వీరు టీటీడీ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేటు కార్యక్రమాలను చేసుకుంటూ దోచుకుంటున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చిన ప్లీజ్ అగ్రిమెంట్లను వెంటనే టిటిడి రద్దు చేయాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం విఐపి టికెట్లు పొంది వాటిని అధిక ధరలకు విక్రయిస్తూ దుర్వినియోగానికి పాల్పడుతున్నారని, కొందరు పిఆర్ఓ ల పేరుతో తిరుమల లో తిష్ట వేసి దళారీల అవతారం ఎత్తి భక్తుల నుంచి అధిక మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన అదనపు ఈవో త్వరలో వీటిపై విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కృష్ణమూర్తి అంజన్ సింగ్ అలిపిరి రవి పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా సీఎం చంద్రబాబు నాయుడు : టీడీపీ నేతలు



**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతంలో ఉన్న ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు సి ఆర్ రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ తెలిపారు. గురువారం స్థానిక చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విజయవాడ వరద బాధితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అండగా ఉంటూ రాత్రి పగలు తేడా లేకుండా వరద ప్రాంతాల్లో పర్యటిస్తూ యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపడుతున్నారని, కూటమి ప్రభుత్వ మంత్రులు ఎమ్మెల్యేలు, ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తూ ప్రజలకు ధైర్యాన్ని భరోసానిస్తూ నిరాశ్రయులకు, ఆహార పొట్లాలు, తాగునీరు, అందిస్తూ ప్రాణం నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ, సహాయక చర్యల్లో నిమగ్నమై అహర్నిశలు సేవలు అందిస్తుంటే, జగన్ మోహన్ రెడ్డి చంద్రబాబుపైన బుడమేరు గేట్లు ఎత్తే యడం కారణంగానే విజయవాడ మునిగిపోయిందని దిగజారుడు రాజకీయ విమర్శలు చేయ డం సిగ్గుచేటన్నారు. చంద్రబాబుపై బురద రాజకీయాలు చేయడం జగన్ దివాలా కో రుతనా నికి, దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ఎద్దేవా చేశారు, ఇలాంటి వ్యక్తిని సంఘ బహిష్క రణ చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మరో వైపు సీఎం పిలుపు మేరకు రాష్ట్రంలోని సినీ నటులు, పరిశ్రమల వారు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థల వారు ముందుకు వచ్చి మా నవతా దృక్పథంతో ఆర్థిక సహాయం చేసి మేము సైతం అంటూ ముందుకు వస్తున్నారన్నారు. సమావేశంలో కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్,సునీల్ కుమార్,బాబు నాయుడు, జయ చంద్ర నాయుడు, విజయ్ కుమార్, త్రిమూర్తి, గోపాల్, యువరాజ్, శంకర్, శివ పాల్గొన్నారు.



## మఠం భూముల్లో ఆక్రమణలు తొలగింపు...

**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** శ్రీస్వామి హాథిరాంజీ మఠానికి చెందిన భూముల్లో కొంతమంది మఠం పరిరక్షణ పేరుతో ఆక్రమించుకోగా గురువారం ఉదయం మఠం అధికారులు, రెవెన్యూ అధికారులు ఆక్రమణలను తొలగించారు. తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయతీ సర్వే నెంబర్ 368/364 సర్వే నెంబర్లులో మఠం భూమి కలదు, దీనిలో శ్రీ స్వామి హాథి రాం బావాజీ పరిరక్షణ సమితి అనే పేరుతో శివ నాయక్, హరిప్రసాద్ నాయక్, కిషోర్ నాయక్, మఠం భూమిని ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టారు. దీనిపైన గతంలో మఠం అధికారులు ఆక్రమణలను అడ్డుకోగా వారిపైనే దాడి చేసి కేసులు పెట్టడం జరిగింది. దీంతో మఠం అధికారులు కలెక్టర్‌కి ఎస్పీకి ఫిర్యాదు చేసి పోలీస్ ప్రొటెక్షన్‌తో రెవెన్యూ సిబ్బందితో కలిసి ఆక్రమ నిర్మాణాలు తొలగించారు. మఠం భూముల్లో ఆక్రమణలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని మఠం అధికారులు హెచ్చరించారు.

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శనీయులు : వీసీ, రిజిస్ట్రార్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విశ్లేషణతో పాఠాలు బోధించి భారతదేశం గర్వించదగ్గ మేధావిగా అనేక విషయాలను అధ్యయనం చేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తి ఉపాధ్యాయులందరూ ఆదర్శనీయమని శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్టర్ ఆచార్య భూపతి నాయుడు కొనియాడారు. శ్రీనివాస ఆడిటోరియంలో గురువారం ఉపాధ్యాయ దినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్టర్ ఆచార్య భూపతి నాయుడు హాజరై డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా



2023-24 విద్యా సంవత్సరానికి ఉత్తమ అధ్యాపకులు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాధాకృష్ణన్ తిరుపతి సమీపంలో పుట్టి పెరిగారని, ఆయన రాష్ట్రపతిగా పనిచేయడం వెనక ఉత్తమ ఉపాధ్యాయ తత్వం, గొప్ప ఆదర్శభావాలు ఉన్నాయని చెప్పారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య తులసీ రామకృష్ణా రెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పద్మనాభం, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నరసయ్య ప్రసంగించారు. ఈ ఉపాధ్యాయ వేడుకలకు ఆచార్య కిషోర్ కన్వీనర్ గా వ్యవహరించారు. అనంతరం విశ్వవిద్యాలయం స్థాయిలో పలువురు ఆచార్యులను ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపిక చేసి ఘనంగా సత్కరించారు. సైన్స్ కళాశాల నుంచి ఆచార్యులు నాగలక్ష్మి, దేవమ్మ, రాజశేఖర్, ఆర్కే అనురాధ, విశ్వనాథరెడ్డి, పద్మజ, జయ సుబ్బారెడ్డి, సుధాకరయ్య, దేవ ప్రసాద్ రాజు, చరితా దేవి, మధుసూదన్ రెడ్డి, మాధవి, అనురాధ అవార్డులు అందుకున్నారు. ఆర్ట్స్ కళాశాల నుంచి ఆచార్యులైన సుందరవల్లి, భాస్కర్ రెడ్డి, శివ శంకర్ రెడ్డి, జానకిరామయ్య, శ్యామ్ మోహన్ డేవిడ్ రాజు, సునీత, అరుణ, రాంప్రకాష్, శారద, సుమా కిరణ్, ఈశ్వరమ్మ, అవార్డులు అనుకున్నారు. కామర్స్, మేనేజ్మెంట్ కళాశాల నుండి ఆచార్యులైన జయచంద్రా రెడ్డి, కేశవులు రెడ్డి అవార్డుల అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధికి విరివిగా విరాళాలు

**- ఎమ్మెల్యే నెల జీతం - దాతలు విరివిగా విరాళాలు ఇవ్వండి**

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రకృతి విపత్తుతో విలవిల్లాడుతున్న విజయవాడ ప్రజలను ఆదుకునేందుకు నియోజకవర్గం నుంచి విరాళాలు పెద్ద ఎత్తున వస్తున్నాయని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఎంఎల్ఏ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ ప్రముఖులతో చర్చించారు. ఈ సందర్భంగా తన నెల జీతం 1.5 లక్షల రూపాయలను ముఖ్యమంత్రి సహాయనిధికి ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలతో విజయవాడ,చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారిని ఆదుకునేందుకు నియోజకవర్గంలోని ప్రజలు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారులుదాతులు ముందుకు వచ్చి విరివిగా విరాళాలు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్కడే ఉంటూ వరద బాధితులకు కావల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేసేలా నిరంతరం పనిచేస్తున్నారు. ఈ వయస్సు లో కూడా మోకాలు నీటిలో కూడా పర్యటిస్తూ బాధితులకు భరోసా కల్పిస్తూ సౌకర్యాలను ఏర్పాటు చేస్తూ, సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇలాంటి సమయంలో విజ్ఞులైన ప్రతి ఒక్కరూ ఆదుకునేందుకు ముందుకు వస్తుంటే విజ్ఞతలేని ప్రతిపక్షం బురద రాజకీయాలు చేస్తున్నట్లు ఆరోపించారు. ముఖ్యమంత్రిని స్ఫూర్తిగా తీసుకుని ఈ రోజు ముఖ్యమంత్రి సహాయానిదికి నా జీతాన్ని డొనేట్ చేస్తున్నాను. ఈ సందర్భంగా ఆడిటర్ రామ్మోహన్ రావు 50 వేలు, శ్రీ కృష్ణ



మందిరం తరపున సోమిశెట్టి చెంచురామయ్య 1 లక్ష, పిఆర్ క్లబ్ 1,05,000 వేలు మొత్తం 2,00,000 లక్షల రూపాయలనుముఖ్యమంత్రి సహాయనిదికి పంపుతున్నామన్నారు. వీరితోపాటు పలువురు ప్రముఖులు ముఖ్యమంత్రి సమాయ నిధికి విరాళాలు పంపేందుకు ముందుకు వస్తున్నట్లు ఎంఎల్ఏ తెలిపారు. ఇప్పటికే డ్రగ్ ఇన్స్‌పెక్టర్ ప్రశాంతి సూచనల మేరకు గూడూరు డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో వరద ప్రాంతంలోని ప్రజలకు అవవసరమైన మందులు ప్రతి దుకాణం నుంచి సేకరించి పది పెట్టెలు పంపుతున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలోని పారిశ్రామిక వేత్తలు, పరిశ్రమల యజమానులు కూడ నిధులు విరివిగా ఇవ్వాలని కోరారు. వరద బాధితులకు విరాళాలు ఇచ్చే దాతలు నగదు, వస్తువులు, బట్టలు రూపేణా గూడూరు సబ్ కలెక్టర్ కార్యాయలంలో ముఖ్యమంత్రి సహాయనిధి పేరుతో అందివ్వ వచ్చని పేర్కొన్నారు.

## భూములు బాగుంటేనే రైతులుకు మేలు : ఏడీఏ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి డివిజన్ రైతులు సాగు భూములు ఆరోగ్యంగా ఉంటేనే అధిక పంట దిగుబడులు వచ్చి రైతు ఆనందంగా ఉంటారని జిల్లా వ్యవసాయ వనరులు కేంద్రం ఎడిఎ భాస్కరయ్య అన్నారు. తొట్టంబేడు మండలం, చిట్టత్తూరు గ్రామ రైతులకు ఆయన శిక్షణ ఇచ్చారు. వ్యవసాయంలో విపరీతంగా రసాయనాలు వాడకం వల్ల భూమి జవజీవాలు కోల్పోయాయని తెలిపారు. భూములు రక్షణకు విరివిగా సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట, జీవన ఎరువులు వాడి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు నేల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయని వివరించారు. రాబోవు రబీ వరి సాగులో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి జిల్లా వనరులు కేంద్రం ఏఓ వేణుగోపాలరావు రైతులకు వివరించారు. కలుపు మందుల వాడకం భూమి ఆరోగ్యాన్ని పాడు చేస్తుందనీ, వీలైనంతవరకు సేద్య పద్ధతుల ద్వారానే కలుపు నివారించాలని ఆయన సూచించారు. శ్రీకాళహస్తి డివిజన్ ఉద్యాన అధికారి పుష్పలత ఆయిల్ పామ్ సాగు గురించి రైతులకు వివరించారు. ఈ పంట సాగుకు ప్రభుత్వం హెక్టారుకు రూ.64,000 వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నదనీ, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. మామిడిలో మంచి పంట కోసం చేపట్టవలసిన యాజమాన్యం గురించి ఆమె రైతులకు వివరించారు. రైతులకు శ్రమ, కర్చు తగ్గించే నానో ఎరువులు వాడకం గురించి ఇఫ్కో ఫీల్డ్ ఆఫీసర్ మని చంద్ర వివరించారు. కార్యక్రమంలో రైతులతో పాటు గ్రామ ఉద్యాన సహాయకురాలు అహంతి పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

గూడూరురూరల్, మేజర్‌న్యూస్: రెండో పట్టణ పరిధిలోని సెయింట్ మేరీస్ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ సిసిలియా, అధ్యాపకులు, విద్యార్థినిలు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత చరిత్ర, ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతపై ప్రసంగించారు. విద్యార్థినులు వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించి అందరిని అలరింపజేశారు. కళాశాల యాజమాన్యం ఉపాధ్యాయులకు గేమ్స్ అండ్ స్పోర్ట్స్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.



**మినీ గురుకులంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం:** రెండవపట్టణం లోని ఎపిటీడబ్ల్యూఆర్ మినీ గురుకులం నందు ఉపాధ్యాయులు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకృష్ణ సేవ సమితి అధ్యక్షులు రొటేరియన్ డాక్టర్ బండి శ్యామ్ సుందరరావు(మయూరి శ్యామ్ యాదవ్) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మినీ గురుకులం ప్రిన్సిపాల్ మేరీ ప్రియత, ఉపాధ్యాయు నులు' విద్యార్థునులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతో ఆరోగ్యవంతమైన పిల్లలు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** పౌష్టికాహారంతో ఆరోగ్యవంతమైన పిల్లలు జన్మిస్తారని ఎసిడిపిఓ జ్యోతి కిరణ్ పేర్కొన్నారు. గురువారం చిల్లకూరు పరిధిలోని అరుంధతీవాడలోని అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహార లోపంతో రక్తహీనత పిల్లలు అనారోగ్యంతో పుట్టే అవకాశం ఉందన్నారు. ఆడపిల్లలకు చదువు ముఖ్యమని ఆడపిల్లలను చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు అంకమ్మ, లక్ష్మీ ప్రసన్న, సూపరవైజర్ రేణుకణమ్మ మహిళా పోలీస్ ఆశా వర్కర్లు, అంగన్వాడీ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



## రేస్ స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**చిల్లకూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని, చింతవరం గ్రామములో వున్న రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకను ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ యల్లసిరి బాలచెన్నయ్య, సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి పిల్లలకి వివరించారు. అంతేకాకుండా ఉపాధ్యాయులు అంటే ఒక కొవ్వొత్తి లాంటి వారు అని తాను కరుగుతూ విద్యార్థులకు వెలుగునిస్తారు అని విద్యార్థిని విద్యార్థులకు తెలియచేసారు. రేస్ స్కూల్ ఉపాధ్యాయినిలకు వివిధ రకాల గేమ్స్, స్పోర్ట్స్ జరిపి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ గుమ్మడి వెంకట సుబ్బయ్య, కరస్పాండెంట్ యల్లసిరి బాలచెన్నయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులను పాల్గొన్నారు.

## లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** వరదయ్య పాలెంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘాలు, లోకా ఫౌండేషన్‌వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మండల విద్యాధికారులు సర స్వతి, గున్నయ్య ప్రసంగిస్తూ ఉపాధ్యాయులే జాతి నిర్మాతలు అని దేశ ప్రగతికి వారధులు అని విలువల బోధనలో వారిపాత్ర మరువలేనిదని కొనియాడారు..ప్రభుత్వ ఉపాధ్యాయులు మరింతగా కృషి చేసి నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ బడుల బలోపేతానికి మరింతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. లక్ష్మీ దాసాజీ మాట్లాడుతూ పిల్లలు పై ఒత్తిడి లేని బోధన చెయ్యాలని విద్యార్థులు లో విభజనలు లేని వాతావరణం పాఠశాలలో ఉండాలని పేర్కొన్నారు..మండలంలోని సీనియర్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడమైనది..ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల విజేతలకు బహుమతులు అంబుర్ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ నందకిషోర్ రెడ్డి చే బహుమతులు అందించడం జరిగినది .ఈ కార్యక్రమంలో లోకా ఫౌండేషన్ నుండి లక్ష్మీ దాసాజీ, నందకిశోర్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘ నాయకులు సురేష్ భగవాన్, శశి కుమార్, చెంగయ్య, చిన్నయ్య, మండల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.



# 'దేవలోక్' భూములను టీటీడీ ఉద్యోగులకు కేటాయించాలి

### - నగర కాంగ్రెస్ అధ్యక్షుడు యార్లపల్లి గోపి గౌడ్




**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** స్థానిక అలిపిరి జూపార్క్ రోడ్డులో ప్రైవేటు సంస్థ అయిన "దేవలోక్"కు టీటీడీ కేటాయించిన 150 ఎకరాల స్థలాన్ని తిరిగి తీసుకుని టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు యార్లపల్లి గోపి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ రవి,నగర ఓబీసీ చైర్మన్ భాస్కర్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శులు శ్రీనాథ్, బాల గురవయ్యలతో కలిసి మాట్లాడుతూ గతంలో టీటీడీ యాజమాన్యం ఉద్యోగుల కోసం కరకంబాడి తారక రామ నగర్‌లో స్థలాలు కేటాయించాలని స్థలాన్ని సేకరించిందన్నారు. అక్కడి నుండి తిరుమలకు విధులకు హాజరవ్వాలంటే ఉద్యోగులకు సమయం సరిపోదు అనే ఉద్దేశంతో ఆ నిర్ణయాన్ని టీటీడీ వెనక్కు తీసుకుందని అన్నారు. కరకంబాడి దూరం అయినప్పుడు తాజాగా వడమాల పేట మండలంలో ఎక్కడో కొండ కింద టిటిడి ఉద్యోగులకు స్థలాలు కేటాయించడం వారికి సౌకర్యం ఎలా అవుతుందని ప్రశ్నిం చారు. తక్షణం టీటీడీ దేవలోక్‌కు కేటాయించిన స్థలాన్ని వెనక్కి తీసు కుని ఉద్యోగులకు ఇంటి స్థలాలుగా కేటాయించాలని.. లేనిపక్షంలో 9వ తేదీ ఉదయం 10 గంటలకు స్థానిక టీటీడీ పరిపాలనా భవనం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.



## వరద బాధితులకు ఆర్థిక సహాయం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** విజయవాడ వరద బాధితులకు మండలంలోని దేవళంపేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ ఎస్ గుణశేఖర్ ఆర్థిక సహాయాన్ని అందించి తమ ఉదారతను చాటుకున్నారు. గురువారం గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ ను కలిసి 25వేల రూపాయల నగదును అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్, శ్రీరంగరాజపురం మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు పాల్గొన్నారు.

## జీఓ 21 రద్దు చేయాలి

**గూడూరు మేజర్‌న్యూస్:** మోటారు కార్మికులకు నష్టం కల్గించే జీవో నెంబర్ 21 ను వెంటనే రద్దు చేయాలని ఎఐటి యుసి అధ్వర్యంలో ఆర్టీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.



ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు రామనాయుడు, ప్రజ నాట్యమండలి రాష్ట్ర నాయకులు చిన్నం పెంచలయ్య, ఎఐటియుసి నియోజక వర్గ అధ్యక్ష, కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య, నారాయణలు మాట్లాడుతూ రవాణా శాఖ జారీ చేసే ఫిట్ నేస్ సర్టిఫికేట్ లను ప్రైవేటి కరణ కాకుండా ప్రభుత్వం ద్వారానే యధావిధిగా కొనసాగించాలన్నారు. అర్హత కల్గిన డ్రైవర్లు అందరికీ డ్రైవర్లు సాధికారత సంస్థను ఏర్పాటు చేయాలన్నారు. అందరికీ పది వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలన్నారు. ఆటో డ్రైవర్లను ఫైనాన్స్ ర్ల ఆర్థిక దోపిడీ నుంచి కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి. ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, నియోజక వర్గ కార్య దర్శి శశి, సి వి అర్ కుమార్, ఏ. ఐ.టి.యు.సి అధ్యక్ష , కార్యదర్శులు ఎంబేటి చంద్రయ్య, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘన సన్మానం నిర్వహించి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తల్లి తండ్రి గురువు దైవం అన్న పెద్దల మాటలకు అనుగుణంగా గురువులను ప్రతి ఒక్కరూ గౌరవించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా ప్రదీప్ రాజు హాజరైన ఆయన మాట్లాడుతూ మండలం లో ఉపాధ్యాయ సమస్యల పై నేను,గువ్వల రమేష్ రెడ్డి ఇరువురము కలిసి చల్లా రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళి సమస్యలు పరిష్కరిస్తామని,ఇకనుండి ప్రతియేడు మండలం మొత్తం యూనిట్ గా తీసుకుని ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి ప్రతి ఒక్కరికి పదివేల చొప్పున ఇస్తామని ప్రధీప్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారులు కేశవరెడ్డి, తిరుమల, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కృష్ణవేణి,యస్టీయూ మండలాధ్యక్షులు లింగమూర్తి,యుటియఫ్ జిల్లా నాయకులు జగన్మోహన్ రెడ్డి, ఉపాద్యాయలు పాల్గొన్నారు.

## ఉత్తమ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ఉత్తమ సమాజ నిర్మాతలు ఉపాధ్యా యులని నాగిరెడ్డిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబురెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని నాగిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళి అర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గది నాలుగు గోడల మధ్యన నిర్మితమవుతుందన్నది ఎంత నిజమో తరగతి గదికి మట్టి ముద్దలా వచ్చిన విద్యార్థులను మాణిక్యాలుగా తీర్చిదిద్ది డాక్టర్,లు శాస్త్రవేత్తలు, యాక్టర్లు, న్యాయవాదులు, న్యాయమూర్తులను తీర్చిదిద్ది అందించే శిల్పులే ఉపాధ్యాయులన్నారు. ఉపాధ్యాయులు ఆరోగ్యకరమైన సమాజాన్ని సృష్టిస్తారని సామాజిక రుగ్మతలను రూపుమాపుతారని సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్ కలాం ఆశయాలు నెరవేర్చడంలో ఎప్పుడూ ముందుంటారాని చెప్పారు. ఈ కార్యక్రమంలో మీనాక్షి, వాణిశ్రీ, అంజప్ప, మాధవన్, గంగాధర్, రాజేష్ బాబు, విద్యా ర్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ద్వారా సమస్యలపై వచ్చిన అర్జీలను పరిష్కరించండి

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని కొండూరు గ్రామంలో జరిగిన విజయో త్సవ ర్యాలీలో వివిధ సమస్య లపై గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ద్వా రా వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని వాకాడు తాసిల్దార్ రామయ్యను గురు వారం మండల టిడిపి కన్వీ నర్ దువ్వూరు మధు రెడ్డి కోరారు. వాకాడు తాహసిల్దార్ కార్యాలయంలో మధు రెడ్డి తో పాటు టిడిపి సీనియర్ నాయకులు పారిశ్రామికవేత్త సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డిలు తాసిల్దారుని కలిశారు. ఈ సందర్భంగా తాసిల్దార్‌తో మధు రెడ్డి మాట్లాడుతూ పూడి రాయదొరువు పంచాయతీలోని నవబుపేటలో ఎస్టీలకు న్యాయం చేయాలని తెలియజేశారు. అదే విధంగా మండలంలో వివిధ సమస్యలపై ఎమ్మెల్యే ద్వారా వచ్చిన అర్జీలను వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరారు. పలు సమస్యలపై దువ్వూరు మధు రెడ్డి తాసిల్దార్ తో చర్చించారు. ఈయన వెంట నవాబుపేట గ్రామస్తులు, పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.



## వరద బాధితులకు లక్ష విరాళం అందించిన పార్థసారధి నాయుడు



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం చిత్తూరు నగరానికి చెందిన మాజీ కౌన్సిలర్ పార్థసారథి నాయుడు లక్ష రూపాయలు వితరణ చేశారు. గురువారం జిల్లా సచివాలయంలోని జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరిని కలిసి నగదు చెక్కును అందజేశారు. వరద బాధితుల కోసం తన వంతు చిరు సాయంగా అందిస్తున్న నగదును ప్రభుత్వానికి పంపించాలని ఆయన జెసిని కోరారు. ఈ సందర్భంగా పార్థసారథి నాయుడును జేసీ విద్యాధరి అభినందించారు.

## గురుకులంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**వాకాడు, మేజర్ న్యూస్ :** వాకాడు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యస్ సి బాలుర గురుకుల పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ప్రిన్సిపల్ మేరీ విజయ్ కుమారి పాల్గొని పిల్లలకు తన సందేశ మిచ్చారు. తదనంతరం పాఠశాల లోని ఉపాధ్యాయులందరికీ ఇంచార్జ్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాలు చేయడం జరిగింది.

## విద్య నేర్పేది ఒక్క ఉపాధ్యాయుడే



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని డాక్టర్ బషీర్ తపస్య పాఠశాలలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని విద్యుత్ని విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా డాక్టర్ బషీర్ సతీమణి, లలిత హాజరై తపస్య పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమాజంలో గురువుల ప్రాధాన్యాన్ని గొప్పదనాన్ని, వివరించేలా ప్రత్యేక ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తపస్య పాఠశాల అధినేత విక్రమ్ షాలి మాట్లాడుతూ...ప్రతి ఒక్కరికీ వారి జీవితంలో గురువు చాలా అవసరమని, విద్య నేర్పేది కేవలం ఒక్క ఉపాధ్యాయుడేనని, గురువు గొప్పతనాన్ని గురించి విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తులను ఉన్నతం గా తీర్చిదిద్దడం కొరకు అహర్నిశలు శ్రమిస్తున్న ఉపాధ్యాయులను గౌరవంచి సత్కరించడం ఎంత ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్య పాఠశాల డైరెక్టర్ కె అనూష, ఆషా, కవిత, పలువురు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుని స్థానం అత్యున్నతమైంది



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు ఉపాధ్యాయుడు అని తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి బాలసుబ్రమణ్యం ఆచారి మాట్లాడుతూ మన దేశ రెండవ రాష్ట్రపతి మేధావి విద్యావేత్త అయినా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ప్రభుత్వము ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి చిత్రపటమునకు పూలమాలవేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి, ఉపాధ్యాయులు డాక్టర్ సీఎంలత డాక్టర్ కే సుబ్బారావు, హరిబాబు, కార్తీక్ ,జోగి ప్రసాద్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదానం



**గంగవరం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగమునకు చెందిన సుమారు 50 మంది వాలంటీర్లు గురువారం పలమనేరు ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటుచేసిన రక్తదాన కార్యక్రమంలో పాల్గొని, రక్తదానం చేశారని కళాశాల కరెస్పాండెంట్ ఎం రవీంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో వక్తలు పాల్గొని రక్తదానం చేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందిస్తూ, ప్రమాదాలు గాయపడిన అనేకమంది పేషెంట్లను అన్నదానం చేయడానికి అవసరం అవుతుందని కావున సమాజహితమైన ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనేదానికి మరింత మంది వలంటీర్లు ముందుకు రావాలని తెలిపారు. రక్తదానము చేసిన వలంటీర్లను కళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు, చైర్మన్ ఎంఆర్ సునీల్, డాక్టర్ రాజేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కిషోర్ మరియు ప్రభుత్వ వైద్యశాలలోని డాక్టర్లు అభినందించారు.

## ఉపాధ్యాయురాలి కృషి ఎనలేనిది : వీసీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కష్టపడి చదివే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి ఉపాధ్యాయురాలు కృషి ఎనలేనిదని శ్రీపద్మావతి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఉమా అన్నారు. మహిళ విశ్వవిద్యాలయంలోని సవేరా సెమినార్ హాల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీపద్మావతి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఉమా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విసీ మాట్లాడుతూ తన పుట్టిన రోజు ఉపాధ్యాయ దినోత్సవం రావడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను గుర్తు చేస్తున్నారు. వర్శిటిలోని ప్రతి ఉపాధ్యాయారాలి అవిశ్రాంత కృషి, నిబద్ధత మూలంగా దేశంలో మహిళా విశ్వవిద్యాలయానికి ఒక ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. దీనిని ఉపాధ్యాయులు అవిశ్రాంత, నిస్వార్థ సేవలతో మరింత ముందుకు తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజనీ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో గురువులది ఒక ప్రత్యేక స్థానం అని తెలిపారు. అనంతరం వర్సిటీ అభివృద్ధికి విశేష కృషిని అందించిన అధ్యాపకులకు పురస్కారాలను అందించారు. ప్రో.నిర్మల, ప్రో, సావిత్రికి ఆచార్య రత్న కుమారి రీసెర్చ్ అవార్డు, ప్రో.సుజాత, ప్రో.శోభారాణి కి ఇంటర్ డిసిప్లినరీ, ట్రాన్స్లేషన్ అవార్డు, ప్రో.విద్యావతి, డా హేమవతి, శాంతి ప్రియ కి ప్రో.జ్యోతి నెలకొల్పిన ఇన్నోవేటివ్ టాలెంట్ రీసెర్చ్ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ డా.గీతావాణి, వివిధ స్కూల్స్ డీన్స్, టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రో. కాత్యాయని, అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన అధ్యాపకులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## విద్యా దానం చాలా గొప్పది

**- శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తిలో విద్యా దానం చేసిన ఉత్తమ ఉపాధ్యాయులందరికీ టీచర్స్ డే సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆఫీసులో ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ టీచర్స్ డే ఏర్పాటైనందుకు కారణం సర్వేపల్లి రాధాకృష్ణ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు ఆయన ఒక ఉపాధ్యాయుడిగా ప్రారంభించి రాష్ట్రపతిగా ఎదిగారు అంటే అటువంటి ఉన్నతమైనది వృత్తి ఉపాధ్యాయుడు తెలియజేశారు. రాష్ట్రపతిగా జీవితాన్ని కొనసాగిసినప్పుడు మీకు ఎటువంటి వృత్తిలో ఆనందం కలిగిందని ఒక ఇంటర్వ్యూలో అడిగినప్పుడు దానికి సమాధానం సర్వేపల్లి రాధాకృష్ణ ఒక ఉపాధ్యాయుడిగా సంతోషం పొందినానని తెలిపారు. ఈ దేశంలో నిస్వార్థమైన నిజాయితీకి నిబద్ధకి ఒకే ఒక వృత్తి ఉపాధ్యాయుడు వృత్తి అని తెలియజేశారు. ఒక ఉపాధ్యాయుడికి అన్ని కులాలు అన్ని మతాలు అన్ని వర్గాలు వాటికి అతీతంగా ఉపాధ్యాయుడు విద్యాబోధన అందించేవారు ప్రతి పిల్లవాడిని బంగారు భవిష్యత్తు పొందాలని తపనపడే నిస్వార్థ వృత్తిలో ఉండేది ఏకైక వ్యక్తి ఉపాధ్యాయుడు అని తెలియజేశారు. అటువంటి ఉపాధ్యాయుడిగా 60 సంవత్సరాలు ఉపాధ్యాయుడు వృత్తిలో పెద్దలందరికీ కూడా సన్మానించడం నాకు చాలా గర్వకారంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా మురళి ఉత్తమ ఉపాధ్యాయుడిగా కలెక్టర్ ద్వారా ప్రశంస పత్రాన్ని అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. మరొకసారి ప్రతి ఒక్కరికీ ఉపాధ్యాయులందరికీ టీచర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పసల రమణయ్య, స్వర్ణ మూర్తి, నాగేశ్వరరావు, వాసు దేవ రావు, బాల్ శెట్టి మురళి, రంగయ్య ఏడవకు, ముని రాజా, జి సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం



**గుడుపల్లి, మేజర్‌న్యూస్:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు ఆచార్య శ్రీనివాస్ కుమార్ అధ్యక్షత వహించారు. ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య ఎం దొరస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కేవలం అధ్యాపకుడు మాత్రమే కాదని, ఆయన గొప్ప తాత్వికుడని కొనియాడారు. ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శంగా ఉండాలని, ఉపాధ్యాయులకు సమాజం పట్ల నిబద్ధత ఉన్నప్పుడే మంచి తరాలను నిర్మించగలుగుతారని ఆచార్య దొరస్వామి అన్నారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి కిరణ్ కుమార్, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్యామల గౌరవ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ద్రావిడ విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు ఈ సభలో పాల్గొన్నారు.

## గురువులకు సన్మానం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ దినోత్సవం ను పురస్కరించుకుని మండలంలోని విశ్రాంతి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులు గురువారం సన్మానించారు. గురుమూర్తి, షఫీ, జార్జ్, చెంచు బాబు, ప్రభాకర్ రాజు, వనజాక్షి లను ఉపాధ్యాయులు సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో హరి బాబు నాయుడు, తహసిల్దారు రమేష్ బాబు, ఎంఈఓ దామోదరం, ఉపాధ్యాయులు పరమాత్మ, దేసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి జన్మనిస్తే గురువులు తమ విద్యా బోధనలతో పునర్జన్మను ప్రసాదిస్తారు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తల్లిదం డ్రులు జన్మనిస్తే, గురువులు తమ విద్యా బోధన లతో పునర్జన్మను ప్రసాది స్తారు అని ఎంఈఓలు మార్కొండయ్య నాయు డు, జయవేలు అన్నారు. గురువారం కమ్మ కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎన్ఆర్ కమ్మపల్లి దళితవాడ పాఠశాలకు చెందిన సుగుణ తో పాటు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు పరమాల, మిట్ట కండ్రిగ, పిల్లారికోన, కమ్మకండ్రిగ, బలిజపల్లి వెంకట్రామాపురం పాఠశాలలకు చెందిన స్నేహలత, అరుణ, మనోహర్, లోకేష్ బాబు, సులోచన, తేజవతి లను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందిస్తున్నారని కొనియాడారు. బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఎంఆర్టీలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజనాల బండ హుడీ ఆదాయం రూ. 447134

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం రాజనాల బండ శ్రీ వీరాంజనేయ దేవస్థానం లో గురువారం జరిగిన హుండీలెక్కింపులో నాలుగు లక్షల నలభై ఏడువేలా నూటముప్పైనాలుగు రూపాయలు వచ్చినట్లు ఏఈఓ మునికృష్ణారెడ్డి తెల్పారు. ఐతే రాజనాల బండ శ్రీవీరాంజనేయ దేవస్థానం గతం లో ఎండోమెంట్ ఆధీనం లో ఉండేది. ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలో ఉంది.

# మేయర్ డాక్టర్ శిరీషకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

**మేయర్ డాక్టర్ శిరీషకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖులు**

**మేయర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ గురుమూర్తి, మాజీఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సుబ్రహ్మణ్యం**

**మేయర్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు**

**శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు, వైద్యులు**





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ తొలి మేయర్ డాక్టర్ శిరీష జన్మదిన వేడుకలు గురువారం ఉదయం తన ఛాంబర్‌లో ఘనంగా నిర్వహించారు. నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, ఉప కమిషనర్ అమరయ్య వివిధ శాఖల ఉద్యోగులు మేయర్‌ని కలసి పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేయర్ వద్ద కేక్ కటింగ్ నిర్వహించారు. తొలి మేయర్ డాక్టర్ శిరీష జన్మదిన సందర్భంగా ప్రముఖులు, వైద్యులు, కార్పొరేటర్లు తదితరులు మేయర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. దొడ్డ రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైల్వే స్టేషన్ వద్ద ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు సుమారు రెండు వేల మందికి అన్నదానం చేశారు. వైష్ణవి హాస్పిటల్ వద్ద డాక్టర్స్, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తిరుపతి నగరపాలక సంస్థ అధికారులు, కార్పొరేటర్లు, డాక్టర్లుమేయర్ శిరీషను కలిశారు.





తొగటవీర క్షత్రియ తిరుపతి జిల్లా అధ్యక్షుడు మంద పల్లి బాబు ఏర్పేడు మండలంలో టీచర్‌గా పనిచేస్తున్నారు. ఆయనను ఉపాధ్యాయుల గురుపూజోత్సవం సందర్భంగా నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మందపల్లి బాబు సత్కరించారు.

# సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర ఎనలేనిది

**విద్యార్థుల ఉన్నత భవిష్యత్ ఉపాధ్యాయులదే**

**గురుపూజోత్సవంలో పలువురు ఉద్ఘటన**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులలో అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞాన వెలుగులు నింపి భావి పౌరులుగా తీర్చిదిద్ది సమాజ శ్రేయస్సు తోడ్పడుతున్న ఉపాధ్యాయల సేవలు ఎనలేనివని అతిథులు ఉద్ఘాటిం చారు. జిల్లా విద్యా శాఖ, సమగ్రశిక్ష వారి ఆధ్వర్యంలో గురువారం కచ్చపి ఆడిటోరియంలో గురు పూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ గురుమూర్తి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, గాలి భాను ప్రకాష్, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులుగా పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పుష్పాంజలు ఘటించి విద్యార్థులు ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని 60కోట్ల మంది యువతని సమాజానికి దోహదపడే విధంగా సన్మార్గం లో నడిపేలా గురువులు తీర్చిదిద్దితే దేశ భవిష్యత్తు ఎంతో గొప్పగా ఉంటుందన్నారు. విద్యార్థులను గొప్పగా ఎదిగేందుకు నేడున్న అవకాశాలపై వారికి అవగా హన కల్పించాలని సూచించారు. పిల్లలకు విద్యా బోధనలో ప్రస్తుత కాలానుగుణంగా ఉన్న అంశాలను తెలుగు, ఇంగ్లీషు భాషలో అవసరమెనప్పటికీ మనం మాతృభాష గౌరవించేలా సూచించాలన్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లి దండ్రులను గురువులను గౌరవిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తితో ఉపాధ్యాయులు పనిచేయాలని కోరారు. ఎంతోమందిని ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎన్నటికీ మర్చి పోలేమన్నారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ భారత దేశ సమ సమాజ నిర్మాణంలో గురువు బాధ్యత ఎంతో గొప్పది అని గురుతర బాధ్యత ఎనలేనిదని, గురువుల దార్శనికత మార్గదర్శనం ప్రతి




రంగంలోనూ ఉంటుం దని గుర్తు చేశారు. ఎమ్మెల్యే చంద్రగిరి పులివర్తి నాని మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆద ర్శంగా తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ గురువులు నిచ్చెనల వంటి వారని, వారు అన్నీ భరిస్తూ తమ విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించేం దుకు కృషి చేస్తారన్నారు. జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 72 మందిని ముఖ్య అతిథులు ప్రశంస పత్రాలు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాధికారులు బాలాజీ, ప్రభాకర్ రాజు, శాంతి, మండల విద్యాధికారులు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# ఆదర్శ సమాజ నిర్మాణం ఉపాధ్యాయులకే సాధ్యం

**విద్యాశాఖ అధికారులు శైలజా, చంద్రశేఖర్**

**ఓజిలిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఆదర్శ సమాజాన్ని నిర్మించే శక్తి కేవలం ఉపాధ్యాయులకే ఉందని, ఉపాధ్యాయులు ఆదర్శవంతులని మండల విద్యాశాఖ అధికారిని శైలజా, మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ అన్నారు. ఓజిలిమండల కేంద్రమైన ఓజిలి విద్యాశాఖ అధికారి కార్యాలయం ఆవరణములో గురువారం గురుపూజోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా నారాయణ, పి.శంకరయ్య, సి.శంకరయ్యలు ఎంపిక అయ్యారు. వీరిని ఓజిలి తాసిహల్దార్ పద్మావతి, ఎంపీడీవో రజనీకాంత్, విద్యాశాఖ అధికారిని శైలజ, మండల ఉపాధ్యాయులు, బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు. విద్యాశాఖఅధికారులుశైలజా,చంద్రశేఖర్,మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణంలో గురువులది కీలక పాత్రని వారు తెలియజేశారు. నేటి పౌరులను రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది గురువేనన్నారు. గురువులకు సమాజంలో ఎంతో






ప్రాముఖ్యత ఉందన్నారు. అలాంటి గురువుల చెప్పిన విద్యను విద్యార్థులు అభ్యసించి ఐఏఎస్ ,ఐపీఎస్ శాస్త్రవేత్తలు గాను, డాక్టర్లు, ఇంజనీర్లు రాజకీయ నాయకులు గాను ఎదిగి సమాజ సేవ చేసే విధంగా గురువులు విద్యార్థులకు విద్యా బోధన చేయాలన్నారు.తమ వృత్తినే పవిత్ర కార్యంగా భావించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ, సమాజ సేవకులుగా, నవభారత ప్రగతిశీల శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన రూప శిల్పులుగా రూపొందిస్తున్న ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తాసిల్దార్ పద్మావతి, ఎంపీడీవో రజనీకాంత్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అంటే ఎంతో గౌరవప్రదమైందని, విలువలతో కూడుకున్నదని, ప్రతి ఒక్క ఉపన్యాసకుడు విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాల న్నారు. విద్యార్థులు వారి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని గొప్ప గొప్ప వారిని స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చిన్నప్పటి నుండి పెద్దయ్యే వరకు విద్యార్థి యొక్క వ్యక్తిత్వం, అభివృద్ధి, భవిష్యత్ సాధనలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గద్వాల్ ప్రాంతంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేటి కాలంలో




ఉపాధ్యాయులు కొత్త టెక్నాలజీని ఉపయోగించి విద్యను అందించడం అవసరమని స్పష్టం చేశారు. అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులను ఘూశాలువలతో సత్కరించి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వసంత కుమార్, అశోక్ రాజు, శ్రీనివాసరావు, ఆదినారాయణ, జి .కృష్ణయ్య, టి.వి. రమణయ్య, ఈ బాలయ్య, కే ప్రభుదాస్, ఎం. శ్రీదేవి, మురళీమోహన్ రాజు ,కె.నాగేశ్వరరావు, కె ఏడుకొండలు, కె.కృష్ణవేణి, శ్రీరామ్ ప్రభాకర్ ఈ ప్రభావతి కే.శేఖర్ ఎం.సుబ్రహ్మణ్యం, టి.శోభకుమారి, సంగీతం. నాగరాజు, కె.వెంకట రమణయ్య, వెంకటరమణయ్య రాఘవ, శేఖర్ డి.సురేష్, అయ్యప్ప, ఎల్లం రాజు ప్రమీల, టివో. పెంచలయ్య, నన్నూరు వెంకటేశ్వర్లు, ఓజిలి సుబ్రహ్మణ్యం, చేజర్ల చంగయ్య, ఓజిలి బాలయ్య, ఓజిలి దేవేంద్ర, పీ.బాబు, గోవిందు పోలయ్య, ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నారు.



## జి జేయం పిలుపుతో వరద బాధితులకు నిత్యవసర సరుకుల వెల్లువ



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపుతో విజయవాడ లోని వరద బాధితులకు నిత్యవసర సరుకుల సాయం అందించడానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పారిశ్రామికవేత్తలు, సంఘసంస్కర్తలు ముందుకు రావడం జరిగిందని, ఇందులో భాగంగా గురువారం టిడిపి జిల్లా అధ్యక్షులు సిఆర్ రాజన్ ఆధ్వర్యంలో భారీగా నిత్యావసర సరుకులను జిజేఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గురజాల చెన్న కేశవులు నాయుడుకు అందజేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ అభ్యర్ధన మేరకు విజయవాడ వరద బాధితుల సహాయార్థం చిత్తూరు తెలుగుదేశం పార్టీ తరఫున జిల్లా పార్టీ తరపన నిత్యావసర కిట్లను, చిత్తూరు జిల్లా వడ్డెర సంఘ నాయకులు రూపాయలు 50వేలు విలువ చేసే వస్తువులను గురుజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న జిజేయం చారిటబుల్ ఫౌండేషన్ నిర్వాహకులు చెన్నకేశవ నాయుడు కి అందజేయడం జరిగింది. వరద బాధితులకు సహాయార్థం వివిధ విద్యా సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు, ప్రైవేటు కంపెనీలు, నగరానికి చెందిన వివిధ వ్యాపార సంస్థల , చిత్తూరు ఆర్య వైశ్యుల సంఘంతో పాటు ఇతర సంఘాల సభ్యులు వారు, వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు సామాన్య ప్రజలు విరాళాలు అందజేసారు.

## గురువును సత్కరించిన ఎమ్మెల్యే పాశిం



గూడూరు, మేజర్ న్యూస్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువునుఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. గురువారం సాయంత్రం షాదీమంజిల్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏ ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించటం జరిగింది. అనంతరం డిఎన్ఆర్ కమ్యూనిటి హాల్ నందు ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఎంఎల్ఏ సత్కరించగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంఎల్ఏని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాల వినియోగంపై గోడ పత్రిక విడుదల



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** మట్టి వినాయక ప్రతిమలను పూజించండి, జేవివి అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్ గురువారం గూడూరు స్థానిక టవర్ క్లాక్ సెంటర్ నందు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వినాయక చవితి మట్టి వినాయక విగ్రహాలనే వాడండి అను గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జే.వి.వి. అధ్యక్షులు వేగూరు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మనం భక్తి, శ్రద్ధలతో పూజించే వినాయక స్వామి విగ్రహాలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాలను వాడితే నీటిలో వేయడం వలన నీరు కలుషితం అవుతుందనీ. ఆ నీటిలో ఉండే జీవరాశులన్నీ కూడా చనిపోవడం జరుగుతాయని అంతేకాకుండా చెరువుల యొక్క లోతు సామర్థ్యం తగ్గిపోయి ఇబ్బంది జరిగే పరిస్థితులు వస్తాయి. కావున మనం పోషించే దేవుడే వీటికి కారణం కాకూడదని. అందుకే మట్టి విగ్రహాలు వాడండని జనవిజ్ఞాన వేదిక ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, రామమోహన్, ప్రభాకర్, ఇబ్రహీం, సుమన్ రెడ్డి, రజనీకాంత్, పవన్ కుమార్, జగదీష్, నక్కా గోపి, శ్రీనివాస చారి, దేవానంద్, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడిని పూజిద్దాం. పర్యావరణాన్ని కాపాడుదాం

**- శ్రీకాళహస్తి స్కౌట్స్ అండ్ గైడ్స్ అవగాహనా ర్యాలీ**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మట్టి వినాయకునే పూజి ద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శ్రీకాళహస్తి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు ప్లకార్డులు చేతపట్టి పట్టణంలో మట్టి వినాయకుని పూజిందాం. పర్యావరణాన్ని కాపా డుదాం అంటూ నినాదాలతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా యువజన విభాగం చైర్మన్ షేక్ అజారుద్దీన్ మాట్లాడుతూ మట్టి వినాయకుని పూజించడం వలన నిమజ్జనం అప్పుడు భూమిలో త్వరగా కలసిపోతుందని, దీని వాల్ల పర్యావరణాన్ని కాపాడావచ్చని అన్నారు. కావున అందరూ మట్టి వినాయకుని పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గైడ్ కమిషనర్ పార్వతి, స్కౌట్ మాస్టర్లు ధనుష్ ఉప్పు సుబ్రహ్మణ్యం గైడ్ కెప్టెన్లు పద్మావతి, సరిత, సులోచన, పిడి సరోజ స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి




**గూడూరురూరల్, మేజర్‌న్యూస్:** నిత్యావసరవస్తువుల ధరలు పెరగడంతో సామాన్యులు, పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే తగ్గించాలని సి.పి. ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ నాయుడు, ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్యలు డిమాండ్ చేశారు. బుదవారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సి.పి. ఐ నాయకులతో కలసి దర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బియ్యం, కందిపప్పు, నూనె, కూరగాయల ధరలు అకాశాన్ని అంటుతున్నాయని, దీనికి తోడు పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శకులకు ఊడిగం చేస్తోంది తప్ప, పేదలకుచేసిందేమీ లేదని ఆరోపించారు. మోదీఅధికారంలోకి వచ్చిన తర్వాత 200 రెట్లుఅధికంగా రేట్లు పెరిగాయని ఆరోపించారు. సామాన్యులు మూడు పూటలా భోజనం చేయలేనిపరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం వెంటనే నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. అర్హులకు రేషన్ కార్డులుమంజూరుచేయాలన్నారు. ఆహార భద్రత చట్టం అమలుచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓ కి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ నాయుడు , ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ , బాల కృష్ణా నియోజక వర్గ కార్యదర్శి శశి , ఏ.ఐ.టి.యు నియోజక వర్గ , అధ్యక్ష కార్యదర్శులు ఎం బేటి చంద్రయ్య , నారాయణ , రైతు సంఘం జిల్లా నాయకులు సి వి.అర్ కుమార్ సీపీఐ సీనియర్ నాయకులు సీత భాస్కర్ , అంకయ్య మస్తా నయ్య , శ్రీనివాసులు , తదితరులు పాల్గొన్నారు.

## వెర్రు బాలసుబ్రమణ్యంకి దక్కిన అరుదైన గౌరవం

**- కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న బాలసుబ్రమణ్యం**
**- బాలసుబ్రమణ్యంకు అభినందనలు తెలియచేసిన పలువురు**

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ వృత్తిని ఇష్టంగా భావించినపుడే భారం లేని ప్రయాణం, సరళమైన, ఆనందమైన జీవితం గడపగలం. ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది. ఎంతో మంది పిల్లల్లో మంచి ప్రవర్తన, ఉత్తమమైన ఆలోచనలు,సామాజిక స్పృహ, సేవాదృక్పథం, సంపూర్ణ మూర్తిమత్వంతో పాటు, విద్యద్వారా ఉన్నత స్థితిలో నిలిపే అవకాశం ఒక ఉపాధ్యాయుడిగా లభించినందుకు మండలంలోని మారుమూల ప్రాంతమైన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎడపూడి ప్రధాన ఉపాధ్యాయులు వెర్రు సుబ్రహ్మణ్యం తమ తల్లిదండ్రులు ఇచ్చిన పుణ్యఫలంగా భావిస్తున్నారు. బడి గుడిగా,ఉద్యానవనంగా తీర్చిదిద్ది, నిష్కల్మషమైన బుద్ధి గలిగిన విద్యార్థులతో ఆనందంగా అనుభవాలను పంచుకుంటూ భారం లేని విద్యను అందిస్తూ, విద్యార్థి దశను సంతోష జీవితంగా గడిపేటట్లు చేస్తూ "చదవడం అనేది పనికాదు. చదవడం అనేది ఒక రాష్ట్రమైన కృత్యం" అనే భావాన్ని నింపుతూ నిరంతరం పిల్లలతో కలిసి ఉపాధ్యాయ వృత్తిని




నిర్వహిస్తున్న షెర్రు. బాలసుబ్రమణ్యం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రుల గౌరవం వెలకట్టలేనిది. విద్యార్థి దశ నుంచే ఉన్నతమైన గుణాలను, ప్రవర్తనను పెంపొందించే విధంగా ధ్యానం, యోగ, గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు,నీతికథలు, సేవా తత్పురుల విషయాలు, "విద్యలో మిళితం చేసి బోధించడం" ఎంతో ఉన్నతమైన వృత్తి నిర్వహణ అని, సెప్టెంబర్-5 తేది జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సంధర్భంగా, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు - 2024 గ్రహీత వెర్రు. బాల సుబ్రమణ్య వృత్తి నిర్వహణ ఎంతో మందికి ఆదర్శం. భారం లేని విద్య,కృత్యాల ద్వారా బోధన,అనుభవాల ద్వారా అభ్యసన, చెప్పడం కాకుండా కలిసి చేయడం, చేయించడం ద్వారా శాశ్వతమైన జ్ఞానాన్ని పెంపొందించడమే తన బోధనా పద్ధతులని బాలసుబ్రమణ్యం తెలియ జేశారు. సమయపాలనతోపాటు ఎక్కువ సమయం పాఠశాలలోనే ఉంటూ అనునిత్యం విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపుతూ తల్లి, తండ్రి, గురువు, దైవం అన్నీ తానై విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతున్న వెర్రు బాలసుబ్రమణ్యం కృషి అభినందనీయమైనది. తిరుపతి జిల్లాలోని వెంకటగిరి మండలం, పెళ్ళకూరు మండలంలో ఉపాధ్యాయ సేవలు అందించి, ప్రస్తుతం యం.పి.పి.యస్ యెడపూడి పెళ్ళకూరు మండలంలో విధులను నిర్వహిస్తున్నారు. రోడ్డుమార్గం కూడా లేని అత్యంత మారుమూల గ్రామం అయినప్పటికీ వృత్తి పట్ల ఇష్టం" అనే రెండక్షరాల పదం అన్నిటినీ ఆనందంగా స్వీకరించేటట్లు చేసింది. ఈ సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని గురువారం తిరుపతి జిల్లాలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ చేతుల మీదుగా మెమొంటో తో పాటు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. దీంతో ఉపాధ్యాయులు వెర్రి బాలసుబ్రమణ్యంను పలువురు అభినందించారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** విద్యా ప్రమాణాలలో నైపుణ్యాల పెంపు, సమాజానికి విలువైన సేవలను అందించి, విద్యార్థుల అభివృద్ధికి అంకితభావంతో పని చేసిన చిట్టమూరు మండలం లోని పలువురు ఉపాధ్యా యులను గుర్తించి సన్మానిం చారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తహసిల్దార్ ఐవి ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషికి గుర్తింపుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన విద్యార్థులు జీవితాల్లో,సమాజంలో వెలుగులు నింపేలా ఉపాధ్యాయులు పనితీరు ఉండాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎం చంద్రయ్య ఎస్జీటి ఎంపిపిఎస్ ఎల్లసిరి,ఎస్ వేణు ఎస్జీటి ఎంపిపిఎస్ రాఘవవారిపాలెం,పి మురళీధరన్ ఎస్జీటి ఎంపిపిఎస్ రామాపురం,జి అపర్ణ ఎంటీఎస్ ఎంపిపిఎస్ పేరంట్రావుల మిట్ట,ఎం బాలచంద్ర ఎస్ఏ ఇంగ్లీష్ మెట్టు జెడ్పిహెచ్ఎస్ లను శాలువాలు, పూలమాలలతో సన్మానించి, సత్కరించారు. అంతకుముందు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను గూర్చి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధిఖారులు బీవీ కృష్ణయ్య,కెవి ప్రసాద్,ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

## హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** డాక్టర్ సిఆర్ రెడ్డి ఆరోగ్య సంజీవిని పథకం ద్వారా ప్రతినెల ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గురువారం డాక్టర్ సిఆర్ రెడ్డి ఆరోగ్య సంజీవిని పథకం అమలు చేశారు . ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతినెల గుర్తించిన 30 మంది ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ప్రతినెల డాక్టర్ సిఆర్ రెడ్డి ఆరోగ్య సంజీవని పథకం ద్వారా పోషకాహార పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ క్రమంలో గురువారం స్థానిక గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు సరైన పౌష్టిక ఆహారాన్ని తీసుకుంటూ వైద్య సలహాలు పాటిస్తూ ఉంటే ఆరోగ్యాన్నిమెరుగుపరుచుకోవచ్చని అన్నారు ఇలాంటి పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్న డాక్టర్ సిఆర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది వైద్యులు ప్రగతి సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



## విద్యకు మూలస్తంభాల గురువులే



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తమ విద్యతో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరేందుకు కృషి చేస్తున్న మూల స్తంభాలు గురువులేనని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొ.కృష్ణమూర్తి అన్నారు. చలికాని అన్నారావు సభ భవనంలో గురువారం ఘనంగా గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొ.మనోహర్ షిండే విచ్చేసి, గురుపూజోత్సవ ఔన్నత్యాన్ని తెలియజేసి విశ్వవిద్యాలయాన్ని మరింత ఉన్నత మార్గంలో తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రిటైర్ ప్రొ.వి.సుజాత, సాయిబాబా ప్రసాద్, క్రీడా అధ్యాపకులు వి.సేతారాంను ఘనంగా సత్కరించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. గురువులే ఈ దేశానికి దిక్సూచికలని, అటువంటి గురువులను సన్మానించడం, గౌరవించడం తమ కర్తవ్యం అని వైస్-ఛాన్సలర్ ప్రొ.కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.జె.రమాశ్రీ, అకాడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత శుక్లా, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొ.దక్షిణామూర్తి శర్మ, ఎడ్యుకేషన్ విభాగ అధ్యక్షురాలు ప్రొ.కె.కాదాంబిని, సభా సంచాలకులుగా సాహిత్య అధ్యాపకులు డా.భరత భూషణరథ్, విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురువులను గౌరవించాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యాబుద్ధులతో జ్ఞానాన్ని నేర్పించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిన గురువులను గౌరవించాలని ఎస్ వి హై స్కూల్ 1991-92 పూర్వ విద్యార్థులు కల్లుపల్లి సురేంధర్ రెడ్డి, కిరణ్, రెడ్డిప్రసాద్ బాబు, మురళీధర్ లు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఎస్వీ హై స్కూల్ లో తమకు విద్యను నేర్పించి సన్మార్గంలో నిలిపిన గురువులు జయదేవ్, భాష రెడ్డప్ప రెడ్డి లను ఘనంగా సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు.

## ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయుడే



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థుల్లోని అజ్ఞానాన్ని పారద్రోలి వారిలో జ్ఞాన జ్యోతిని వెలిగించి ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయుడు మాత్రమేనని రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పరిష్కరించుకొని రాయలసీమ రంగస్థలి కార్యాలయంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత స్థాయిలో నిలిపిన ఉపాధ్యాయులు కస్పా పద్మనాభం, శంభోల హరినాధులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఒక సామాన్య ఉపాధ్యాయుడు నుంచి ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె ఎన్ రాజా, చంద్రబాబు నాయుడు,పాటిబండ మురళి సుబ్రహ్మణ్యం యాదవ్ జయంత్ బాబు, సుబ్రమణ్యం రెడ్డి, కళావతి, కేశవ చౌదరి, మురళి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ ఉత్తర్వులు శ్రీకాళహస్తి పట్టణం మాడవీధులు బస్టాండు పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ నియమాలు, వన్ వే ట్రాఫిక్, వన్ సైడ్ పార్కింగ్, సైబర్ నేరాలు, మహిళలపై జరిగే అగత్యాలు, మాదక ద్రవ్యములు నిషేధం, అదే విధంగా వినాయక చవితి పండుగ సందర్భంగా బలవంతపు వసూళ్లు ప్రజలకు అసౌకర్యం కలిగే విధంగా రోడ్లపై వినాయక పందిళ్లు ఏర్పాటు చేయడం రాత్రి సమయాలలో డీజే సౌండ్స్ పెట్టి పబ్లిక్ కి న్యూసెన్స్ కలిగించడం ఈ విషయాలపై గురువారం అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం శ్రీకాళహస్తి డిఎస్పి కేవన్ మూర్తి, సిఐలు కాళహస్తి వన్ టౌన్ డి .గోపి , టూ టౌన్ సి .వెంకటేశ్వర్లు, రూరల్ ఎం .రవి నాయక్ , బి ఎన్ కండ్రిగ సర్కిల్ ఎం .తిమ్మయ్య. సబ్ డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్ మహిళలకు సన్మానం



**పలమనేరు, మేజర్ న్యూస్:** టీచర్స్ డే సందర్భంగా శ్రీపురం సీతారామయ్య శెట్టి సహకారంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక గురుకుల పాఠశాల నందు 20 మంది టీచర్స్‌కు విద్యార్థినిలు చేత పాదపూజ చేసి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.అదేవిధంగా మానసిక వికలాంగుల పాఠశాల నందు టీచర్లకు, సిబ్బందికి పిల్లల చేత సన్మాన కార్యక్రమంచేయడం జరిగింది. బ్రెడ్ అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జయశంకర్, సెక్రెటరీ రవి, లైన్ మెంబర్స్ నరేంద్ర,ట్రస్ట్ చైర్మన్ చంద్ర శెట్టి, లయన్స్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్ ఆర్ ఎస్. సత్య ప్రకాష్, సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్య పరిష్కరించాలని ధర్నా




**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :** మండలంలోని బెరపల్లి గ్రామంలో వికలాంగుడైన మడవలి క్రిష్టప్పకు చెందిన భూమి సమస్యను పరిష్కరించాలని గురువారం పలమనేరుకు చెందిన జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట బాధితులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ నాయకులు డి.వి .మునిరత్నం, మణి, పార్థసారథి మాట్లాడుతూ బాధితుడైన కృష్ణప్పకు బెరపల్లి గ్రామం వద్ద పూర్వీకుల నుండి సంక్రమించిన సర్వేనెంబర్ 255/8, 255/6, 255/3 లో మొత్తం ఒక ఎకరా ఇరవై తొమ్మిది సెంట్లు భూమి సంక్రమించడంతో అందులో వ్యవసాయం చేసుకునేవాడని తెలిపారు. అదే గ్రామానికి చెందిన కొందరు కృష్ణప్పను భూమిలోకి ప్రవేశించకుండా అడ్డుపడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. రెవిన్యూ లెక్కల్లో కృష్ణప్ప బాగా రీత్యా వచ్చిన భూమి సక్రమంగా ఉన్నప్పటికీ అగ్రకులదారులు మాటలు విని రెవిన్యూ అధికారులు నిరుపేద కుటుంబం పైన దెబ్బ కొట్టడం దుర్మార్గమన్నారు. కృష్ణప్ప వికలాంగుడు అయినప్పటికీ కార్యాలయాలు చుట్టు తిరగలేక తన భార్య కుమారుడు సుమారు ఒక సంవత్సరం నుండి తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగిన పట్టించుకోకపోవడం ఏమిటని నిలదీశాడు.20 రోజుల క్రితం కృష్ణప్ప తన భూమిని సర్వే చేసి హద్దులు చూపించాలని చలానా కట్టినా అధికారులు మాత్రం సర్వే చేయకుండా కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. బాధితుడి భూమి ఎటువంటి తగాదాలు లేనప్పుడు సర్వే చేయడానికి అభ్యంతరం ఏమిటని నిలదీశారు. అగ్రకులదారులు మాటలు విని నిజమైన లబ్దిదారులకు అన్యాయం చేయాలని ప్రయత్నం చేస్తే ప్రజా ఆగ్రహానికి గురికావాల్సి ఉంటుందని హెచ్చరించారు. గుర్రం సుబ్రహ్మణ్యం వినోద్ కుమార్ మాట్లాడుతూ,కృష్ణప్ప బావ ముని వెంకటప్ప భూమిని త్రిలోక రెడ్డి అనే వ్యక్తి భూమి కొన్నట్లు రికార్డులు సృష్టించి సదరు భూమి తగాదాలు వస్తే దాన్ని పరిష్కరిస్తే మీ భూమి జోలికిరామని ,త్రిలోక రెడ్డి, జనార్దన్ రెడ్డి, బాధిత కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేయడం దుర్మార్గమన్నారు. బాధితుడు కృష్ణప్ప భూమిలో వ్యవసాయ బోరు వేయాలని ప్రయత్నిస్తే అడ్డుపడి దెబ్బ కొట్టడం మానవ హక్కులను ఉల్లంఘించినట్లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వికలాంగుడైన కృష్ణప్ప భూమిని సర్వే చేసి ఆన్లైన్ పాస్ బుక్కులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంబశివయ్య,గంగప్ప, శివన్న, టి.మునిరత్నం, నాగార్జున, ఆనంద, జయమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఆదర్శవంతమైంది

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ వృత్తి ఆదర్శవంతమైన మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ అన్నారు. కార్వేటి నగరం హిందూ ముస్లిం కళ్యాణ మండపం నందు కార్వేటినగరం మండల ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ




ప్రపంచంలో ఉపాధ్యాయునికి ప్రత్యామ్నాయం లేదని ఈ విషయం కరోనా సమయంలో విద్యార్థుల పడ్డ ఇబ్బందులు నిరూపించిందని తెలియజేశారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి పదవి వరకు ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణని అందరూ ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి మనోజ్ కుమార్ మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, దానిని శ్రాద్ధ ఆసక్తులతో నిర్వహించాలని తెలియజేశారు. తర్వాత మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఎన్నికైన కిరణ్ కుమార్, శాంతి అమర్నాథ్, బాబు, తులసి సర్దార్, చంద్ర చారి, నాగజ్యోతి పురుషోత్తం, ముని భూషణం, జగదీశన్, మెరీనాను సన్మానించారు. విశ్రాంత ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, పొన్నూరంగంకు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు హేమచంద్ర రెడ్డి, గోవిందయ్య, గురుమూర్తి, జిల్లా నాయకులు యువరాజు, కిరణ్, ఆటుకారుచంద్రశేఖర్, నాగేంద్ర రాజు, రంజిత్ రాబర్ట్, గిరిబాబు, మండల నాయకులు దేవయ్య ,గురవయ్య. తదితరులు పాల్గొన్నారు.

# జీవిత పాఠాలు నేర్పిన గురువులు స్ఫూర్తిదాయకం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** అధ్యాపక వృత్తిలో రాణిస్తు జీవిత పాఠాలను నేర్పిన ఆదర్శ గురువులు ఎందరికో స్ఫూర్తిదాయకం అని శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.వి. రమణ అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది, విద్యార్థులతో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పదవి విరమణ చేసిన డాక్టర్ నర్సింగరావు, డాక్టర్ మునీంద్ర నాయుడు, డాక్టర్ ఆర్ పి వాసంతిలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.వి. రమణ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక, విద్య వైద్య రంగాలతో ఆటో అన్ని రంగాల్లో నిష్ణాతులను తయారు చేయగలిగే అవకాశం అధ్యాపకులకు రావడం గర్వకారణం అన్నారు. అందుకే అధ్యాపక, ఉపాధ్యాయ వృత్తిని సమాజం ఇంతగా గౌరవిస్తుందని తెలిపారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో ప్రత్యేకంగా ఉన్న అడ్వైజరీ వ్యవస్థ విద్యార్థులను మరింత ఉన్నత స్థితికి చేర్చేందుకు అవకాశం కల్పించిందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ చంద్రిక, డాక్టర్ ఉమామహేశ్వర్, డాక్టర్ ఎంవిఎస్ నాయుడు, డా.రాజశ్రీ, డా.సుబ్రమణ్యం డా.గణేష్‌కుమార్, డా.రాజేష్, కళాశాల విద్యార్థి వ్యవహారాల అధికారి డాక్టర్ ఎం. ఎస్.వి.చలం, కళాశాల పరిపాలనాధికారి ఎ. బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలకు ఆన్లైన్ అనుమతి తప్పనిసరి-ఎస్సై

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వినాయక చవితి ఉత్సవాలకు ఆన్లైన్ అనుమతి తప్పనిసరిగా ఉండాలని వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని వెదురుకుప్పం, కార్వేటి నగరం, ఎస్ఆర్ పురం, పాలసముద్రం మండలాలలోని పట్టణాలు, గ్రామాలు, వీధుల్లో చవితి ఉత్సవాలను నిర్వహించే వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఆన్లైన్ వెబ్సైటును ముందుకు తీసుకు వచ్చిందన్నారు. వెబ్సైట్ ద్వారా వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు



సులభంగా అనుమతులు పొందవచ్చునని ఎస్ఐ తెలిపారు. అనుమతుల కోసం అధికారుల చుట్టూ తిరగకుండా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని ఆయన తెలిపారు. లింకు ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలు అనుమతి పొందగానే క్యూఆర్ కోడ్ వస్తుందని, దీనిని ప్రతి వినాయక మండపం నందు తగిలించాల్సిందని ఎస్ఐ తెలియజేశారు. తద్వారా మీ వద్దకు వచ్చే అధికారులకు మీ అనుమతి వివరాలు తెలుసుకుంటారని తెలియజేశారు. వెబ్సైట్ నందు అప్లై చేసుకోవడానికి తెలియని వారు స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని కోరారు.

## పాఠశాలకు ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలు వితరణ

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం సిడి కండ్రిక పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి చిత్రపటాలను పాఠశాలలకు వివరంగా అందజే శారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ కార్వేటినగరం మండలం మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్, టీకేయం పేట సర్పంచ్ గోవిందస్వామి సిడి కంటికి బూత్ కన్వీనర్ గణేష్, తెలుగుదేశం సీనియర్ నాయకులు గోపాల్ శెట్టి, శ్రీనివాసులు, కోదండరాంపురం తెలుగుదేశం నాయకులు నరేష్, సిడి కండ్రిక హైస్కూల్ చైర్మన్ వెంకట రాముడు, ఉపాధ్యాయుని బృందం విద్యార్థుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.



## కరిమారియమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం కరిమారీ యమ్మ ఆలయంలో గురువారం వార్షికోత్సవం సందర్భంగా ఆలయ నిర్వాహకులు. తెలుగుదేశం నేత సుబ్బయ్య ఆహ్వానం మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేరు మీద ప్రత్యేక పూజలు రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దసరాదచారి. పార్టీ పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి రాఘవులు యాదవ్. పార్టీ నాయకులు సదా శంకర్ తదితరులు పూజలు నిర్వహించారు.



## రైతులకు 80 శాతం సబ్సిడీపై ఉలవలు పంపిణీ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం నందు గురువారం ఉదయం రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ రూరల్ మండలంలో ఉన్న రైతులకు 80 శాతం రాయితీపైఉలవలు పంపిణీ చేయడం జరిగింది. రైతు సేవా కేంద్రంలో 80 శాతం రాయితీపై ఉలవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఒక కేజీ ఉలవలు ధర రూ.87 లు రాయితీ రూ.69- 60లు ఫోను రైతు చెల్లించవలసినది కేవలం రూ.17- 40లు రాయితీపై ఒక బస్తా 10 కేజీల ధర 174 రూపాయలు రైతులు తమ రైతు సేవా కేంద్రంలో ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకుని పంట సాగు చేయవలసినదిగా ఏఓ సంధ్య కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజా రెడ్డి, వెంకటరత్నం, గణేష్, గిరి, పెద్దబ్బ, కుట్టి, వెంకటముని రెడ్డి,అమర్నాథ్ రెడ్డి,ఖాజా, సుబ్రహ్మణ్యం గౌడు శ్రీధర్, నాగరాజ, చాన్‌బాషా, కుమార్, సుధాకర్, లోకేష్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



## జాతీయ నాయకులకు గుర్తుగా మొక్కలు నాటండి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగవరం విద్యార్థులకు వేప మొక్కలను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మల్లి చెట్ల దేవేంద్ర మాట్లాడుతూ మన జాతీయ నాయకులకు గుర్తుగా వారి ప్రతి పుట్టినరోజుకు ఒక మొక్క నాటాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గురువులను గౌరవించడం బాధ్యత

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు విజ్ఞానాన్ని బోధించి వారి ఉన్నతకు దోహదపడుతున్న గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. టి.నారాయణమ్మ తెలిపారు. కళాశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించి ఆయన సేవలను వివరించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించి జ్ఞానమనే వెలుగు నిచ్చే వాళ్లు గురువులు అన్నారు. బిడ్డకి తల్లే మొదటి గురువు, అందుకే మాతృదేవోభవ అని తల్లికి మొదటి స్థానాన్ని కల్పించినట్లు వేదాలు పేర్కొన్నాయన్నారు. విద్యార్థులందరినీ క్రమశిక్షణలో పెట్టే అధ్యాపక వృత్తి కావాలన్నారట కనుక సమాజాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయులకే ఉందని తెలిపారు. విద్యార్థినిలు, గురువులు సత్సంబంధాన్ని కలిగి ఉండాలన్నారు. తరగతి గదిలో పాఠాలతో పాటు జీవిత పాఠాలు నేర్పే వాళ్లు గురువులు, కనుక విద్యార్థినిలు గురువులు చెప్పే వాటిని శ్రద్ధగా విని క్రమశిక్షణను కలిగి సంస్కారవంతులుగా ఎదగాలన్నారు. సమాజాభివృద్ధికి తోడ్పడే పౌరులుగా కృషి చేయాలన్నారు. విద్యార్థినులందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. ముందుగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిల్ ఇంచార్జ్ డాక్టర్. బి జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ భద్రమణి, వార్డెన్, హేమలత, అటానమస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఉమారాణి, ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ విద్యుల్లత, టి.ఆర్ భారతి, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ మల్లేశ్వరి దేవి, డాక్టర్ కృష్ణవేణి, డిప్యూటీ వార్డెన్లు సాయికుమారి, కె నాగ పద్మ, డాక్టర్ లక్ష్మి, స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులు, అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.



# గురువుని మించిన దైవం లేదు : పోలంరెడ్డి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** గురువుని మించిన దైవం లేదని, విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో కీలక పాత్రని మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి పేర్కొన్నారు.మండలంలోని స్త్రీ శక్తి భవన్ నందు మండల విద్యాశాఖ అధికారి 2 మించల శంకరయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి హాజరయ్యారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అంటే ఎంతో గౌరవప్రదమైందని, విలువలతో కూడుకున్నదని ,ప్రతి ఒక్క ఉపన్యాసకుడు విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలన్నారు.విద్యార్థులు వారి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని గొప్ప గొప్ప వారిని స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అదేవిదంగా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్న ఉపాధ్యాయులను వారు ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బంగారమ్మపేట ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న విజయలక్ష్మికు ,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందిమాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న



సుశీలమ్మకు, మండలపరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాల చెంబడి పాలెం ప్రధానఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న దేవసేనమ్మకు,మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాల పునబాక ప్రధాన ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న మమూల బేగం కు మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు రావడంతో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి మొమెంటో ఇచ్చి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,మండల విద్యాశాఖ అధికారి శాంతమ్మ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.సురేష్ బాబు,ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, సి.ఆర్.పిలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామి పథకం ద్వారా పళ్ళ తోటల పెంపకం రైతులు సద్వినియోగం చేసుకోండి



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శాంతీపురం మండలంలోని కెనమాకుల పల్లి గ్రామ పంచాయతీ, వెంకటేపల్లి గ్రామంలో ఉపాధి హామి పథకం ద్వారా చేపట్టిన కొబ్బరి మొక్కల పెంపకమును మండల పరిషత్తు అభివృద్ధి అధికారి కుమార్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా మండల పరిషత్తు అభివృద్ధి అధికారి మాట్లాడుతూ మండలంలోని చిన్నకారు, సన్నకారు రైతులు ఉపాధి హామి పథకం ద్వారా పళ్ళ తోటల పెంపకం పనులు చేపట్టి ఆర్థికాభివృద్ధి సాధించాలని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరమునకు 163 ఎకరాల్లో 102 మంది రైతులకు సంబంధించి నటువంటి భూముల్లో కొబ్బరి, మామిడి పళ్ళ తోటల పెంపకం చేపట్టబడినవని, ఇప్పటివరకు 122 ఎకరాల్లో పూర్తి స్థాయిలో మొక్కలు నాటడం పూర్తి చేయబడినదని, మిగిలినవి వారం రోజుల్లో పూర్తి చేస్తామని తెలియజేసారు. ఉపాధి హామి పథకం ద్వారా ఎకరమునకు రూ.1,76,500లు మామిడి మొక్కలకు, 88,821 రూపాయలు కొబ్బరి మొక్కల నిర్వహణకు చెల్లించబడుతుందని తెలిపారు. 5 సంవత్సరముల తర్వాత ఎకరమునకు సగటున 2,10,000రూపాయల ఆదాయం పొందవచ్చునని తెలిపారు. పళ్ళ తోటల పెంపకంలో 16 రకాలు అయినటువంటి పళ్ళ తోటలు చేపట్టవచ్చునని తెలిపారు. కాబట్టి రైతులు ఈ యొక్క అవకాశం సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు.

## పరిశోధన విద్యార్థుల కోసం ప్రత్యేక మెస్ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పరిశోధన చేసే పిహెచ్.డి, పిడియఫ్ విద్యార్థులకోసం ప్రత్యేకంగా బి మెస్‌ను యస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు గురువారం ప్రారంభించారు. ఇప్పటి వరకు పిజి విద్యార్థులతో కలసి ఒకే మెస్‌లో భోజనం చేసేవారని, ఇప్పుడు వారి సౌకర్యార్థం కొత్త మెస్ పెట్టామన్నారు. అందులో యస్వీయూ ఫార్మసీ విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పరిశోధకుల వార్డెన్ ఆచార్య బాలాజీ, డా. గోపి నాయక్, ఆచార్య నరసింహ, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



# పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సిపిఐ పార్టీ జాతీయ కమిటీ పిలుపు మేరకు శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం వద్ద పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి, పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు తగ్గించాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో భూ సమస్యలు పరిష్కరించాలని రాజీవ్ నగర్‌లో వివాదాస్పదంగా మారుతున్న రీ సర్వేపై సమగ్ర విచారణ జరిపి స్థానికంగా ఉన్నటువంటి పేద మధ్య తరగతి వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇప్పటికీ నలుగురు ఎమ్మెల్యేలు పరిపాలనలో 15 మంది ఎమ్మార్వోలు మారినప్పటికీ రెవిన్యూ అధికారులు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, మున్సిపాలిటీ అధికారులు చేతివాటంతో పేద మధ్య తరగతి కుటుంబాలు రోడ్డున పడే విధంగా చేశారు. రెవెన్యూ అధికారులు ఎవరైతే పట్టాలిచ్చారో కరెంట్ మీటర్ కావాలంటే ఎవరైతే వేల రూపాయలు లెటర్‌లు ఇచ్చారో వారినే ఈ సర్వేకి మళ్లీ పంపించడం విడ్డూరంగా ఉందన్నారు. సమస్యలన్నిటి పైన స్థానిక ఆర్డీఓ సమగ్రమైన విచారణ జరిపి పేద మధ్యతరగతి ప్రజలకు తమ న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసి రాజన్. నియోజకవర్గ మండల కార్యదర్శులు మోహన్ రెడ్డి, శివకుమార్, పట్టణ కార్యదర్శి రొద్ద గోపి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, ప్రజా నాట్య మండలి నియోజకవర్గం కార్యదర్శి గురవయ్య. ఏఐటీ యూసీ నియోజకవర్గ అధ్యక్షులు మురళి, వినోద్,మహిళా సంఘం నాయకు రాలు చాంద్ బేగం, బతెమ్మ, శాఖా కార్యదర్శులు రాజయ్య, మనీ, మునస్వామి విద్యార్థి సంఘ నాయకులు రవి, మునిరాజ, సభ్యులు పాల్గొన్నారు.





## గురువు అనంత జ్ఞాన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** చీకటి నుంచి వెలుగు వైపు నడిపించే నిత్య సత్యమే గురువుఅని, అందుకే గురువుని అనంత జ్ఞాన శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి అన్నారు. కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జ్ఞానం విజ్ఞాన శాస్త్రంపై మన ఆనందం ఆధారపడి ఉంటుందని, చారిత్రక పరిస్థితులు, ప్రాకృతిక ప్రతికూలతలపై పోరాడగల స్వేచ్ఛాయుత సృజనాత్మక మనిషిని రూపొందించడమే విద్య అంతిమ లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. అత్యుత్తమ బుద్ధి జీవులుగా ఉపాధ్యాయులు ముందు వరుసలో ఉంటారని సర్వేపల్లి రాధాకృష్ణన్ మాటల్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు గురువులకు వారే స్వయంగా తయారు చేసిన చిరు జ్ఞాపికలని బహూకరించారు.

## వరద బాధితులకు విరాళాల సేకరణ

**గంగవరం, మేజర్ న్యూస్:** మండలంలోని సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు గురువారం పలమనేరు పట్టణంలో విరాళాలు సేకరించారు. విజయవాడలో భారీ వర్షాల కారణంగా వరదలు రావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు కళాశాల యాజమాన్యం ఎం.వి.ఆర్.రెడ్డి, ప్రమోద్ మరియు కిషోర్ ఆధ్వర్యంలో సుమారు 1500 మంది విద్యార్థినీ విద్యార్థులు పలమనేరు పట్టణంలోని దుకాణాల వద్ద 1,50,000 విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ విజయవాడలోని భారీ వర్షాల కారణంగా వరదలు బీభత్సం కావడంతో కొన్ని వేల ఇండ్లు నీటమునిగి వేల కుటుంబాలు రోడ్డున పడిపోయాయని ఇది చాలా బాధాకరం అని అందుకు మా కళాశాల విద్యార్థులు సహాయహృదయంతో ముందుకొచ్చి మేము సైతం వరద బాధితులకు అండగా ఉంటాం అంటూ నడుం బిగించి కళాశాల నుండి పలమనేరు కు ర్యాలీ గా వెళ్లి పలమనేరు పుర విధుల్లో ఉన్న వివిధ దుకాణాలలో విరాళాలు సేకరించారు.ఇలా సేకరించిన విరాళాలను ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్ కు డిడి రూపంలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.



## రిటైర్డ్ టీచర్లకు సన్మానం

**పలమనేరు, మేజర్ న్యూస్:** టీచర్స్ డే సందర్భంగా గురువారం ఉదయం హై స్కూల్ నందు రిటైర్డ్ ఉపాధ్యా యురాలు సుగుణమ్మను ఆమె వద్ద చదువుకున్న విద్యార్థులు 15వ వార్డు కౌన్సిలర్ బిఆర్సి కుమార్, టిడిపి నాయకులు ఖాజా, నాగరాజ్, రామ్మూర్తి, వారి నివాసానికి వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని వారిని స్వీటు శాలువాతో ఘనంగా సత్కరించారు.



# వైకాపా రీ సర్వే పై చర్యలు చేపట్టాలి

### - టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** వైకాపా ప్రభుత్వం గతంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అక్రమ రీ సర్వే ప్రక్రియ పై చర్యలు తీసుకోవాలని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదాడ యాదవ్, టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యా ధరణి కి వినతి పత్రాన్ని సమర్పించారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యా ధరణి ఆమె ఛాంబర్ నందు కలసి పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లా లో గత వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్న తరుణంలో చేపట్టిన రీ సర్వే ప్రక్రియలో భాగంగా అనేక అవకతవకలు జరిగాయని, అనేకమంది రైతుల పట్టాదారు పాసుపుస్తకాలలో తప్పులు తడకలుగా ముద్రించి రైతులను వేధించారని వీటిపై సమగ్ర విచారణ జరిపించి బాధిత రైతులకు న్యాయం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ను కోరామన్నారు.

# గురుకుల బాలికలకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని డా ' బీఆర్ అంబేడ్కర్ గురుకుల కళాశాలలో ఉపాధ్యాయల దినోత్సవం ను పురస్కరించుకొని మంచి సమాజం నిర్మాణంలో ఉపాధ్యాయుల బాధ్యత ఎనలేనిది అని అన్నారు. గురుకులంలో చదువుతున్న బాలికలకు ' పై అధికారుల అదేశాలు మేరకు గురువారం సూళ్లూరుపేట సి . ఐ మురళి కృష్ణ ఎస్సై బ్రహ్మానాయుడు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో దొంగతనాలకు చేసేవారు కాని ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాల ఎక్కువగా జరుగు తున్నాయని అన్నారు. సైబర్ నేరాల సంఖ్య



రోజు రోజుకు పెరిగి పోతున్నాయి వీరికి గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉన్న వారికి పోన్ చేసి పథకాలు పేరుతో మరియు ఉద్యోగం ఇప్పిస్తానని మీకు లాటరి లో డబ్బులు వచ్చాయని పోన్ చేసి మీ అకౌంట్ నెంబర్ చెప్పండి అని అంటారు మీరు ఆశ పడి చెప్పితే అంతే మీ అకౌంట్ లో ఉన్న రూపాయిలు లాగేస్తారు. అలాంటి సమయంలో 190 కి సమాచారం అందించాలి అదేవిధంగా మత్తు పదార్థాలు పై అవగాహన కల్పించారు. అదేవిధంగా షోషల్ మీడియాలో వచ్చే వాటిపై లైంగిక వేధింపులకు ఎవరైన పాల్పడితే ముందుగా మీ తల్లి' తండ్రులకు తెలియ పరచాలి అంతే కాకుండా పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

# నాటు సారా స్వాధీనం... వ్యక్తి పరార్

**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల గుడిపాల మండల కేంద్రంలో ఎస్సై



రామ్మోహన్ కు ముందుగా వచ్చిన సమాచారం మేరకు ఈరోజు వెంగమాంబ పురం పంచాయతీ వెంకటాపురం గ్రామ అటవీ ప్రాంతంలో నాటు సారా తయారు చేస్తున్నట్లు సమాచారం రావడంతో ఎస్సై రామ్మోహన్ మరియు సిబ్బందితో కలిసి అటవీ ప్రాంతాన్ని తనకి నిర్వహించారు. తనిఖీలో భాగంగా నాటు సార తయారు చేస్తున్న ప్రాంతాన్ని గుర్తించి, నాటు సారాకు ఉపయోగించే సుమారు3 డ్రమ్ముల నల్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. అక్కడే నాటు సారా తయారైన సుమారు 30 ప్యాకెట్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు . తయారీకి ఉపయోగించిన నల్ల బెల్లం ఊటను పూర్తిగా ధ్వంసం చేసినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. తయారీకి సంబంధించిన వ్యక్తిని సమగ్ర విచారణ జరిపి వెంటనే వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండకుతరలిస్తామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామ్మోహన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### కుప్పం నారాయణ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోనే గుడుపల్లి రోడ్డు లో ఉన్న నారాయణ పాఠశాలలో డా సర్వే పల్లి రాధకృష్ణ జన్మదిన సందర్భంగా ఉపాధ్యాయ వేడుకలను ప్రిన్సిపాల్ విజయ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా నారాయణ పాఠశాల ఎ జిఎం ఫణి కుమార్, ఆర్ ఐ ప్రసాద్, జోనల్ కో ఆర్డినేటర్ శ్రీకాంత్ లు పాల్గొన్నారు.ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు సందర్భంగా ఏ జి ఎం మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుంచి దేశ ప్రథమ పౌరుడు అయిన రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణ జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ఎ జి ఏం బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్, ఏ ఓ నరేష్, ఎడి ప్రదీప్ కుమార్, ఈ - చాంప్స్ గుణ సుందరి, ఇ- కిడ్స్ కార్తీక, ఉపాధ్యాయ బృందం, విద్యార్దులు పాల్గొన్నారు.






## థెరఫీతో సమస్యలు అరికట్టవచ్చు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఫిజియోథెరపీ ద్వారా రుగ్మతులను శస్త్ర చికిత్సలు అవసరం లేకుండా అరికట్టవచ్చునని అవుట్ పేషెంట్ విభాగం ఫిజియోథెరపిస్టు రేవతి తెలిపారు. రాష్ట్రీయ సేవా సమితి నిలయంలో ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐడి రిటైర్డ్ డైరెక్ట్ ఎం వి ఎస్ స్వామి, రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ వెంకటరత్నం విచ్చేసి ఫిజియో థెరఫీ క్యాంపు నిర్వహించారు. ఇందులో రాస్ మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.